## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :114 | గురువారం, నవంబర్ 21, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## రాష్ట్రాన్ని అభివృద్ధి చేయొద్దా?

**నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వొద్దా?.. మీరు ప్రాజెక్టులు ఎలా కట్టారు?**

**కొడంగల్‌పై ఇంత కక్ష ఎందుకు?.. కలెక్టర్‌పై దాడులు చేయిస్తారా?**

**కుట్రలు చేస్తే ఊచలు లెక్కబెట్టిస్తాం.. కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజం**

**'కాళేశ్వరం' నీళ్ల రాకుండానే 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండించారు**

**వేములవాడలో ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి**



కరీంనగర్, నవంబరు 20 : "రాష్ట్రంలో భూసేకరణ చేయడం నేరమా? పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ చేయొద్దా? నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వొద్దా? పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? భూసేకరణ చేయకుండా మీరు ప్రాజెక్టుల నిర్మాణం ఎలా చేపట్టారు?" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏటా లక్షా 10 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సు చదివి బయటకు వస్తున్నారని, వారికి ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దా? అని అన్నారు. బుధవారం పలువురు మంత్రులతో కలిసి వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని సీఎం రేవంత్ దర్శించుకున్నారు. సుమారు 1000 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో మాట్లాడారు. "పదేళ్ల మీ హయాంలో

(మిగతా 2వ పేజీలో)

## సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలులేని రోడ్లు : చంద్రబాబు

వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను తయారుచేస్తామని చెప్పారు. రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు. ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచర్ తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని చంద్రబాబు చెప్పారు. రూ. 65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందని తెలిపారు. ఈ బయోగ్యాస్ తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో దారుణాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేరాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని... దోషులకు శిక్ష విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 101 అన్న క్యాంటీన్లు ఉన్నాయని... భవిష్యత్తులో మరిన్ని క్యాంటీన్లను ప్రారంభిస్తామని చంద్రబాబు చెప్పారు. బుక్ చేసుకున్న వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ వరదల సమయంలో రూ. 500 కోట్ల విరాళాలు వచ్చాయని... తమ ప్రభుత్వంపై నమ్మకంతో దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని చెప్పారు.



**రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామన్న చంద్రబాబు**

**రూ. 75 వేల కోట్లతో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని వెల్లడి**

**అన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచుతామన్న సీఎం**



### తెలంగాణ కాలకేయుడిలా మారిన రేవంత్

కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం: బీఆర్ఎస్ నేతలు

ధర్నా అంటే ధైర్యం సరిపోవడం లేదా రేవంత్?: కేటీఆర్



### టీటీడీ బోర్డు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

హిందూ ఆలయాల్లో అన్యమత

ఉద్యోగుల వల్లే భేదాభిప్రాయాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



### మోదీకి సాధ్యం కాని పని.. మేం చేసి చూపిస్తున్నాం!

తెలంగాణలో మరో 3 వారాల్లో కులగణన పూర్తి: రాహుల్ గాంధీ




## మళ్లీ మహాయుతి!

**మహారాష్ట్ర బీజేపీ కూటమిదే..**

**జార్ఖండ్‌లోనూ ఎన్డీఏకే మొగ్గు**

**అత్యధిక ఎగ్జిట్ పోల్స్ వెల్లడి..**

**శనివారం రానున్న ఫలితాలు**

న్యూఢిల్లీ: బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి మహారాష్ట్రలో అధికారం నిలుపుకోనుందని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. జార్ఖండ్‌లో కూడా ఎన్డీఏ కూటమిదే పై చేయని తేల్చాయి. రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం సాయంత్రం ముగిసింది. ఆ వెంటనే ఆ రాష్ట్రాల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్)లతో కూడిన మహాయుతి విజయం ఖాయమని దాదాపుగా అన్ని సంస్థలూ అంచనా వేశాయి. కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ)లతో కూడిన విపక్ష మహా వికాస్ అఘాడీ ఓటమి చవిచూడనున్నట్టు చెప్పాయి. ఒక్క లోక్‌పోల్ మాత్రమే ఎంవీఏ గెలుస్తుందని పేర్కొంది. 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఆ కూటమికి 150కి పైగా స్థానాలు

(మిగతా 2వ పేజీలో)

## మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా: జగన్



**తల్లి, చెల్లి పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం**

**చంద్రబాబు ఎప్పుడైనా తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని ప్రశ్న**

**తల్లిదండ్రులకు కనీసం 2 పూటలు భోజనం పెట్టాడా? అన్న జగన్**

మా కుటుంబంలో విభేదాలు ఉన్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా... తల్లి, చెల్లి పేరుతో రాజకీయం ఎందుకు చేస్తున్నారు? అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తన సోదరి షర్మిలపై బాలకృష్ణ తప్పుడు ప్రచారం చేయించలేదా? అని ప్రశ్నించారు. ఐటీడీపీ పేరుతో తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై, తన తల్లిపై, తన చెల్లిపై అసభ్య పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్రా రవీందర్ రెడ్డి పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### చంద్రబాబూ... నీ తల్లిదండ్రులెవరో ప్రజలకు చూపించావా?

చంద్రబాబు ఎప్పుడైనా తన తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మానవతా విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రాజకీయంగా ఎదిగిన తర్వాత ఆయన తన తల్లిదండ్రులతో కలిసి ఉన్నారా? కనీసం వారికి రెండు పూటలు భోజనం పెట్టి వారిని సంతోషంగా ఇంటికి పంపించారా? వారు చనిపోతే కనీసం తలకొరివి పెట్టాడా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఏమైనా చేస్తాడని, ఏ గడ్డి అయినా తింటాడని, ఏ అబద్ధమైనా

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ కాలకేయుడిలా మారిన రేవంత్

## కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం: బీఆర్ఎస్ నేతలు

## ధర్నా అంటే ధైర్యం సరిపోవడం లేదా రేవంత్?: కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 20 : తెలంగాణకు రేవంత్‌రెడ్డి కాలకేయుడిలా మారారని, బాహుబలి లాంటి కేసీఆర్ చేతిలో రేవంత్ రాజకీయ జీవితం పరిసమాప్తం కావడం ఖాయమని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, జోగురామన్న తదితరులు మీడియాతో మాట్లాడారు. ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ మొక్కకాదు.. మహావృక్షమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం టీఆర్ఎసతోనే మొదలైందని, అప్పుడు కేసీఆర్‌ను పొగుడుతూ ప్రకటనలు చేసిన రేవంత్ ఇప్పుడు నోటికొచ్చినట్లు తిట్టడం సరికాదన్నారు. కాగా, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేప డతామంటే సీఎం రేవంత్‌రెడ్డికి ధైర్యం సరిపోవడం లేదా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఎక్స్‌వేదికగా ప్రశ్నించారు. మహబూబాబాద్‌లో మహాధర్నాకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదు? చిట్టినాయుడూ అంటూ కేటీఆర్ నిలదీశారు.

# మోదీకి సాధ్యం కాని పని.. మేం చేసి చూపిస్తున్నాం!

## తెలంగాణలో మరో 3 వారాల్లో కులగణన పూర్తి: రాహుల్

న్యూఢిల్లీ, నవంబరు 20: ప్రధాని మోదీ గత మూడేళ్లలో చేయలేని కులగణనను తెలంగాణలోని తమ ప్రభుత్వం మరో మూడు వారాల్లో పూర్తి చేయనుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. 'తెలంగాణలో మా ప్రభుత్వం ఇప్పటికే 70 శాతానికిపైగా కులగణనను పూర్తి చేసింది. విధానాల రూపకల్పనలో, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయటంలో ఆ సమాచారాన్ని వినియోగిస్తాం' అని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎక్స్‌లో రాహుల్ హిందీలో ఓ పోస్ట్ పెట్టారు. వచ్చే కొన్ని దశాబ్దాల కాలంలో సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించటానికి అవసరమైన అత్యంత ముఖ్యమైన చర్యల్లో కులగణన మొట్టమొదటిదని రాహుల్ స్పష్టం చేశారు. అందువల్లే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన జరగాలని తాను పదేపదే డిమాండ్ చేస్తున్నానన్నారు. 'తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి దారి చూపింది. జాతీయస్థాయిలోనూ కులగణన జరిగేలా చర్యలు తీసుకుంటాం' అని రాహుల్ పేర్కొన్నారు.

# టీటీడీ బోర్డు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

## హిందూ ఆలయాల్లో అన్యమత

## ఉద్యోగుల వల్లే భేదాభిప్రాయాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తిరుమల, నవంబరు 20 : హిందూ దేవాలయాల్లో అన్యమత ఉద్యోగులు ఉండడం వల్లే అభిప్రాయ భేదాలు వస్తున్నాయని, వారిని ఇతర శాఖల్లో పంపడమే మంచిదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డితో కలిసి బుధవారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఏర్పాటైన టీటీడీ బోర్డు.. తొలి సమావేశంలోనే కొన్ని సానుకూల, అద్భుతమైన నిర్ణయాలను తీసుకుందని ప్రశంసించారు. ఏ మతం వారైనా వారి వారి మత విశ్వాసాలున్న ప్రాంగణంలో పని చేస్తేనే బాగుంటుందని అన్నారు. స్థానికులకు శ్రీవారి దర్శనాన్ని తిరిగి ప్రారంభించడం కూడా మంచి విషయమన్నారు. టూరిజం టికెట్ల రద్దు నిర్ణయంపై స్పందిస్తూ.. ఈ టికెట్లు దుర్వినియోగమైనట్లు తెలిసిందన్నారు. తిరుమల పర్యాటక ప్రాంతం కాదని, హిందూ దేవతలపై విశ్వాసం ఉన్న వారే రావాలని ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

# మళ్లీ మహాయుతి!

వస్తాయని, మహాయుతి 130 లోపే సాధిస్తుందని అంచనా వేసింది. జార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగ్గా మహారాష్ట్రలో బుధవారం ఒకే విడతలో ముగియడం తెలిసిందే. రెండు రాష్ట్రాల్లోనూ శనివారం ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు వెలువడతాయి.

**జార్ఖండ్‌లో టఫ్ ఫైట్**

జార్ఖండ్‌లో అధికార జేఎంఎం-కాంగ్రెస్ కూటమికి, బీజేపీ సారథ్యంలోని విపక్ష ఎన్డీఏ కూటమికి మధ్య హోరాహోరీ సాగిందని ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి. అత్యధిక పోల్స్ ఎన్డీఏకే మొగ్గుతున్నట్టు పేర్కొన్నాయి. బొటాబొటి మెజారిటీతో అధికారం దక్కించుకోవచ్చని అభిప్రాయపడ్డాయి. ఈ అంచనాల నేపథ్యంలో అక్కడ చివరికి హంగ్ వచ్చినా ఆశ్చర్యం లేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఒక్క యాక్సిస్ మై ఇండియా మాత్రమే జేఎంఎం కూటమి గెలుస్తుందని అంచనా వేసింది. 81 అసెంబ్లీ సీట్లకు గాను దానికి 53 సీట్లొస్తాయని, ఎన్డీఏ కూటమి 25కు పరిమితమవుతుందని పేర్కొంది. మహారాష్ట్రపై తమ అంచనాలను గురువారం ప్రకటించనున్నట్టు సంస్థ తెలిపింది.

# మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా: జగన్

ఆడుతాడని, ఏ మోసమైనా చేస్తాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు మరో పదేళ్లు సీఎంగా ఉంటారన్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా... ఎవరు సీఎంగా ఉంటారనే విషయం వారు చేసే మంచి పనుల మీద ఆధారపడి ఉంటుందన్నారు. పనులు చేసినవారిని ప్రజలు ఆశీర్వదిస్తారని అభిప్రాయపడ్డారు.

# గుట్టలో స్వర్ణ తాపడం పనులకు శ్రీకారం



భువనగిరి అర్బన్, నవంబరు 20: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ప్రధానాలయ విమాన రాజగోపురానికి బంగారు తాపడం పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రధానాలయంలో ప్రతిష్ఠామూర్తుల వద్ద బంగారు తాపడం రేకులకు ప్రధానార్చకులు నల్లందీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. గంగాజలంతో సంప్రోక్షణ చేశారు. గతంలో ధ్వజస్తంభం, గర్భాలయ ముఖద్వారం పనులు చేపట్టిన చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్ సంస్థకే ఈ తాపడం పనులను అప్పగించారు. ఇందుకు రూ.3.90 కోట్లు దేవస్థానమే చెల్లిస్తోంది. గాలి గోపురం కోసం 10,500 చదరపు అడుగుల రాగి రేకులకు బంగారు తాపడం పనులు చేయాల్సి ఉంది. 2025 మార్చిలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యేలోపు బంగారు తాపడం పనులను పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు. లక్ష్మీ నరసింహస్వామి దివ్యక్షేత్రంలో బుధవారం నిత్య పూజలు వైభవంగా నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వామివారిని దర్శించుకున్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయొద్దా?



భూసేకరణ చేయలేదా? మల్లన్నసాగర్ కోసం 10 గ్రామాల ప్రజలను నిండా ముంచలేదా? ఎయిర్ పోర్టు పక్కన ఫార్మాసిటీ కోసం 14 వేల ఎకరాలు సేకరించలేదా? ఇవాళ కొడంగల్‌లో భూమి సేకరిస్తే కడుపుమంట, వివక్ష ఎందుకు? నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావించి... భూసేకరణ చేయడానికి వెళ్లిన కలెక్టర్‌పై, ఇతర అధికారులపై బీఆర్ఎస్ నేతలు దాడులు చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెడితే.. ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు ఇది సమంజసమేనా? అని రేవంత్ ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిని, అందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తే ఊచలు లెక్కించడం ఖాయమని హెచ్చరించారు.

**భూసేకరణ జరగాల్సిందే..**

పరిశ్రమలు స్థాపించాలంటే, అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందేనని, ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే భూములు కోల్పోయిన వారి బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు. భూములు కోల్పోయే వారికి భూమి రేటును మూడు రెట్లు పెంచి పరిహారంగా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని, రైజింగ్ తెలంగాణగా నిలుపుతామని ప్రకటించారు. ఈ దేశానికి దశ దిశను నేర్పిన పీవీ నర్సింహారావు, చొక్కారావు, ఎంఎసఆర్‌ను అందించిన గడ్డ కరీంనగర్ అని రేవంత్ కొడియాడారు. పెప్పర్ స్ప్రేలకు భయపడకుండా తెలంగాణ నాడు ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. పొన్నంను ఎంపీని చేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చారన్నారు. కానీ, బండి సంజయ్‌ను రెండుసార్లు గెలిపిస్తే ఆయన చేసిందేమి లేదని, మంత్రి మాత్రం అయ్యారని విమర్శించారు. ఈ ప్రాంతం నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లేవారి కోసం గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేశామని, ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఇస్తున్నామని తెలిపారు.

**కాళ్లలో కట్టెలు పెడుతున్నారు**

తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ చేయలేని పనులన్నింటినీ చేస్తున్నామని రేవంత్ చెప్పారు. కేసీఆర్ ఫామ్‌హౌసలో పడుకుంటే.. కొడుకు, అల్లుడు తమ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని మండిపడ్డారు. 25 రోజుల్లో 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ఇందుకు ఒక పెద్దమనిషిగా తమను అభినందించాల్సింది పోయి.. చిల్లర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఈ పదేళ్లలో నువ్వేమి చేశావో ఒక రోజంతా చర్చ చేద్దాం.. లెక్కలేందో తేలుద్దాం.. అసెంబ్లీకి రా సామీ. నువ్వు దిగిపో.. దిగిపో అని నీ కొడుకు, అల్లుడు అంటున్నారు. మీ నొప్పికి స్థానిక సంస్థల ఎన్నికల్లో మందు పెట్టేందుకు మావాళ్లు సిద్ధంగా ఉన్నారు" అని రేవంత్ అన్నారు. తాము వచ్చాక 50 వేల ఉద్యోగాలు కల్పించామని, వాళ్లందరినీఎల్‌బీ స్టేడియంకు పిలిపిస్తానని, వచ్చి లెక్కపెట్టుకోవాలని కేసీఆర్‌కు సవాల్ చేశారు. ఒక్క తల తగ్గినా తాను క్షమాపణ చెబుతానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఒక్క చుక్క నీళ్లు రాకున్నా.. రైతులు ఈ సీజన్‌లో 66 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసి 1.53 కోట్ల టన్నుల దిగుబడులు సాధించారని తెలిపారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.1.83 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని, కానీ.. ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

**ఫామ్‌హౌసల కోసమే రిజర్వాయర్లు..**


రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లను వాళ్ల ఫామ్ హౌస్‌ల కోసమే నిర్మించారని రేవంత్ ఆరోపించారు. ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమిని బదలాయించుకుని హరీశ్‌రావు రంగనాయక సాగర్‌లో ఫామ్‌హౌస్ నిర్మించారని తెలిపారు. "హరీశ్‌రావ్.. ఏం చింతచేయకు.. నీ లెక్క కూడా తీస్తా. కేటీఆర్.. నువ్వు ఎక్కడ తిరిగినా, కుట్రలు చేసినందుకు ఊచలు లెక్క పెడతావు గుర్తుంచుకో" అని రేవంత్ హెచ్చరించారు. కొండపోచమ్మసాగర్ నుంచి కేసీఆర్ తన ఫామ్‌హౌసకు నేరుగా కాలువ నిర్మించుకుని వందల ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. దీనిపై నిజనిర్ధారణ కమిటీ వేసుకుని కొండపోచమ్మ వద్దకు రావాలని సవాల్ చేశారు. కేటీఆర్‌ను మునిసిపల్ శాఖ మంత్రిని చేస్తే జీవో 111 ఉండగా జన్వాడలో ఫామ్ నిర్మించారని, ఆయన బావమరిది మరొకటి నిర్మించుకున్నారని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గం 75 ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని, తొండలు గుడ్లు పెట్టని వెయ్యి, 1200 ఎకరాల భూమిని సేకరించి పారిశ్రామిక వాడ పెట్టి పరిశ్రమలు పెట్టి అక్కడి పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని తాను భావించానని అన్నారు. వంద మంది రౌడీ మూకలకు డబ్బులిచ్చి కలెక్టర్‌ను, ఆర్‌డీవోను, అధికారులను ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపడానికి ప్రయత్నిస్తే కేసులు ఎందుకు పెడతారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు.

# 'పటేల్‌గూడ' భూములను సర్వే చేయండి

## ప్రభుత్వానివో, ప్రైవేటువో తేల్చండి

## సంగారెడ్డి జిల్లా సర్వే అధికారులకు హైకోర్టు ఆదేశం

## హైడ్రా కూల్చివేతల కేసులో స్టేటస్ కో విధించిన కోర్టు



హైదరాబాద్, నవంబరు 20 : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలోని సర్వే నంబరు 6, 12లో ఉన్న భూములను సర్వే చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఆ సర్వే నంబర్లలోని భూములు ప్రైవేటువా, ప్రభుత్వానివా అన్నది గుర్తించాలని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. పటేల్‌గూడ సర్వే నంబరు 6లో ఉన్నవి ప్రైవేటు భూములని.. రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా ప్లాట్లు కొనుక్కొని, అన్ని అనుమతులతో ఇళ్లు కట్టుకుంటే హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేశారని పేర్కొంటూ హైకోర్టులో 22పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ న్యాయవాదులు వాదిస్తూ.. ఆ భూములు సర్వే నంబరు 6లో లేవని, 12లో ఉన్న ప్రభుత్వ భూములని చెప్పారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సర్వే నంబరు 6, 12 భూములను సర్వే చేయాలని అధికారులను ఆదేశించింది. ఆ భూములు సర్వే నంబరు 6లో ఉన్నట్లు తేలితే అనుమతించిన పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టుకోవడానికి అధికారులు అనుమతి ఇవ్వాలని తెలిపింది. అలాగే పిటిషనర్లు నష్టపరిహారం కోరవచ్చంది. ఒకవేళ ఆ భూములు సర్వే నంబరు 12లో ఉన్నట్లు తేలితే.. పిటిషనర్లు తమ సేల్ డీడ్‌లు సమర్పించి రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయ్యే వరకు స్టేటస్ కో పాటించాలని తుది తీర్పు జారీ చేసింది.

# మరో పదేళ్లు చంద్రబాబే సీఎం

## ఐదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు ఏపీ ఎకానమీ

## ఆర్థిక వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసింది

## ప్రచార యావ కోసం పాస్ పుస్తకాలపైనా బొమ్మలు

## జగన్ విధ్వంస ఫలితాలు వారసత్వంగా వచ్చాయి

## రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## చంద్రబాబు విజన్‌తో తిరిగి నమ్మకం ఏర్పడింది

## ఆయన ఆదేశాల మేరకు మేం పనిచేస్తాం

## అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

## కూటమి ప్రభుత్వం 150 రోజుల పాలనపై చర్చ



అమరావతి, నవంబరు 20 : మరో పదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబే ఉంటారని, రాబోయే ఐదేళ్లలో ఏపీ ఎకానమీ 1 ట్రిలియన్ డాలర్ల(రూ.8.43 లక్షల కోట్లు)కు చేరుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల తాను మహారాష్ట్రకు వెళ్లినప్పుడు ఆ రాష్ట్రం ఈ మైలురాయి చేరుతుందని చెప్పానని, అయితే, విధ్వంసానికి గురైన ఏపీలో అది సాధ్యంకాదేమోనని అనుకున్నానని చెప్పారు. కానీ.. సీఎం చంద్రబాబు విజన్, ఆయన పాలనానుభవం చూశాక ఐదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందన్న నమ్మకం ఏర్పడిందన్నారు. 150 రోజుల పాలనపై బుధవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. "గంజాయి రవాణా, ఇసుక దోపిడీ, పంచాయతీల నిర్వీర్యం, దేవుడి విగ్రహాల కూల్చివేతలు లాంటివి మాత్రమే గత ప్రభుత్వం నుంచి కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసింది. దేశంలో తెలుగువారు ముందుండడానికి కారణమైన చంద్రబాబు లాంటి వ్యక్తిని కూడా ఇబ్బంది పెట్టారు. సొంత ప్రచారానికి భూముల పాస్‌పుస్తకాలను కూడా వదలకుండా మాజీ సీఎం బొమ్మలు వేసుకున్నారు. కానీ, అందుకు విరుద్ధంగా నేను డాక్టర్ 'యల్లాప్రగడ సుబ్బారావు' పేరును ప్రస్తావించగానే సీఎం చంద్రబాబు ఓ కాలేజీకి ఆయన పేరు పెట్టారు. డొక్కా సీతమ్మ పేరును ప్రస్తావించగానే.. చిన్నారుల మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టారు. పథకాలకు స్వాతంత్ర సమరయోధులు, త్యాగాలు చేసినవారి పేర్లు పెట్టాలి. కానీ, గత ప్రభుత్వంలో జగన్ ప్రచార యావతో తన పేర్లు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు బలిదానం చేసిన రోజును రాష్ట్ర ఉత్సవంగా జరుపుకోబోతున్నాం. కన్యకాపరమేశ్వరి బలిదానం చేసిన రోజును కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

**కూటమి వచ్చాకే సకాలంలో జీతాలు**

గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎప్పుడూ 1న జీతాలు రాలేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక సకాలంలో జీతాలు అందుతున్నాయని చెప్పారు. 13,326 గ్రామ పంచాయతీలకు పల్లె పండగ కింద రూ.4500 కోట్లు విడుదల చేశామన్నారు. 'జల్‌జీవన్ మిషన్'లో ఏపీని నంబర్‌వన్ చేస్తామని సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షోభాలు, విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఉండాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలని పవన్ సూచించారు. విజయవాడ వరదల సమయంలో బురదలో దిగి పనిచేశారని గుర్తు చేశారు. "కావాలంటే చంద్రబాబు కమాండ్ సెంటర్‌లో కూర్చుని పనులు చేయించవచ్చు. కానీ, ఆయనే స్వయంగా వెళ్లి వరదలో పర్యటించి బాధితులకు ఉపశమనం కల్పించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు ఏకంగా ముగ్గురు ఐపీఎసలను సస్పెండ్ చేసిన ఘనత బాబుకే దక్కుతుంది. సోషల్ మీడియాలో మహిళలను నోటికొచ్చినట్లు మాట్లాడే సంస్కృతి ఏర్పడింది. సీఎంను సోషల్ మీడియాలో తిట్టినట్లుగానే గ్రామాల్లో మహిళలను బూతులు తిడుతున్నారు. అలాంటి వారిపై సీఎం, హోంమంత్రి ఉక్కుపాదం మోపారు" అని పవన్ అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా తాము పనిచేస్తామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలంటే మరో దశాబ్దం పాటు చంద్రబాబే సీఎంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

**నాకంటే పవనే గట్టిగా ఉన్నారు: చంద్రబాబు**

ఉపముఖ్యమంత్రి స్పందనకు సీఎం చంద్రబాబు ప్రతిస్పందిస్తూ.. "సోషల్ మీడియా, గంజాయి అంశాల్లో నా కంటే పవన్ కల్యాణే గట్టిగా ఉన్నారు. నేరాల విషయంలో రాజీలేదు. సోషల్ మీడియా పేరుతో మహిళల్ని కించపరిస్తే వారికి అదే చివరి రోజు. ప్రతిరోజూ సోషల్ మీడియాలో మాపై ఎలాంటి కామెంట్లు పెట్టారోనని చూసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం. రౌడీలను రాష్ట్రంలో లేకుండా చేస్తాం. బ్లేడ్ బ్యాచ్ జాగ్రత్తగా ఉండాలి. ఎమ్మెల్యేలు ఎవరూ శాంతిభద్రతలను చేతిలోకి తీసుకోవద్దు. అది ప్రభుత్వ బాధ్యత" అని అన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి డెడ్లీ కాంబినేషన్ అని, రాష్ట్రాన్ని నంబర్ వన్ చేస్తుందన్నారు.

# సైబర్ నేరగాళ్లు చాలా సులువుగా ప్రజలను మోసం చేస్తున్నారు.... ఏలూరు టూ టౌన్ మహిళ ఎస్ఐ నాగ కళ్యాణి వెల్లడి

జన సముద్రంలో న్యూస్ ఏలూరుజిల్లా టౌన్ రిపోర్ట్ నవంబర్ 20

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు బాలికలు మహిళల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అభయ మహిళా రక్షక సిబ్బంది మహిళలు బాలికల పై జరిగి అకృత్యాల నివారణ కొరకు ప్రత్యేక గస్తీ బృందాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ వైవి రమణ ఆధ్వర్యంలో ఏలూరు టూ టౌన్ మహిళా ఎస్సై నాగ కళ్యాణి మరియు వారి యొక్క సిబ్బందితో కలిసి ఈరోజు అనగా 20.11.2024 వ తేది నాడు ఏలూరు ఏ ఆర్ డి జి కే హై స్కూల్ లక్ష్మివారం పేట నందు సైబర్ నేరాల నివారణ కొరకు పోక్స్ యాక్ట్ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఏలూరు టూ టౌన్ మహిళా ఎస్సై నాగ కళ్యాణి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో అరచేతిలో ఇమిడిపోయి సాధనాల వినియోగముల వలన సైబర్ నేరగాళ్లు చాలా సులువుగా ప్రజలను మోసం చేస్తున్నట్లు, సోషల్ మీడియా వినియోగం అవసరం మేరకు ఉపయోగించుకోవాలని అపరచితుల్లో వ్యక్తుల ద్వారా పంపించేటటువంటి లింకులను గాని మెసేజ్లను గాని ఓపెన్ చేయరాదని, సదరు లింకుల్ని మెసేజ్లను ఓపెన్ చేస్తే మీ యొక్క గోప్యమైనటువంటి సమాచారం మొత్తము సైబర్ నేరగాళ్లు తస్కరించి మీ ఫోటోలను గాని మీ కుటుంబంలో ఉన్నటువంటి వారి ఫోటోలు గాని మార్ఫింగ్ చేసి బెదిరిస్తారని, ఏపీకే యాపులను ఓపెన్ చేస్తే మీయొక్క బ్యాంక్ అకౌంట్లను డిజిటల్ వినియోగం ద్వారా చేసేటటువంటి అకౌంట్లో యొక్క వివరాలను సైబర్నరగాళ్లు తీసుకొని మీ బ్యాంకుల్లో ఉన్నటువంటి డబ్బును దొంగలిస్తారని, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి మాట్లాడుతూ మీ పట్ల ఆప్యాయతను ప్రదర్శించి మీపై లైంగిక దాడులకు పాల్పడే వారిపై తగిన జాగ్రత్తలను తీసుకోవాలని, మీ కుటుంబ సభ్యులకు తప్ప ఎదుటివారికి ఎవరికీ మీ వివరాలను తెలియ చేయకూడదని మీరు స్కూల్లో ఉండగా అపరిచితుడు వ్యక్తులు వస్తే వారికి మీ యొక్క సమాచారం అందించకూడదని, మీ కుటుంబ సభ్యుల యొక్క ఫోన్ నెంబర్లను మీ వద్ద ఉంచుకోవాలని ఏదైనా జరగరాని సంఘటన జరిగినప్పుడు సమాచారాన్ని అందించుట కొరకు



మీ కుటుంబ సభ్యులకు ఫోన్ నెంబర్లు మీ వద్ద ఉండాలని లేదా డయల్ 112 కు సమాచారాన్ని అందించిన యెడల పది నిమిషాల వ్యవధిలో పోలీసు వారు సహాయ సహకారాలు అందిస్తారని, మీ చుట్టుప్రక్కల జరిగే అసాంఘిక కార్యకలాపాల పట్ల పోలీసు వారికి సమాచారం అందించాలని సంకల్పం కలిగినటువంటి వారి కోసం ఏలూరు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా వాట్సఅప్ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు సదర్ వాట్సాప్ నెంబర్ 9550351100 కి సమాచారాన్ని అందించిన ఎడల సగరు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సదర్ వాట్సాప్ నెంబర్ కు మీ యొక్క సమాచారాన్ని అందించిన అందించకపోయినా సదరు విషయంపై విచారణ చేస్తారని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఏలూరు టూ టౌన్ మహిళా ఎస్సై విద్యార్థినిలకు అవగాహనను కల్పించినారు

# ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తా.

## ఏ పి ఎస్ ఆర్ టి సి రీజినల్ బోర్డ్ విజయవాడ జోన్ చైర్మన్. రెడ్డి అప్పలనాయుడు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ నవంబర్ 20

ప్రజా ప్రతినిధులు అధికారులు ఉద్యోగుల సహకారం తీసుకొని ఏపీఎస్ఆర్టీసీ అభివృద్ధిలో పాలుపంచుకుంటా ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు విజయవాడ జోన్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన రెడ్డి అప్పలనాయుడు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు బుధవారం ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు విజయవాడ జోన్ చైర్మన్గా విజయవాడ ఆర్.టి.సీ. భవనంలో బాధ్యతలు స్వీకరించారు. తొలుత భారీ సంఖ్యలో జనసైనికులు, నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా ఏలూరు పార్టీ కార్యాలయం నుండి విజయవాడ కార్యాలయానికి చేరుకున్నారు. విజయవాడ జోన్ కార్యాలయం వద్ద భారీ గజమాలలతో ఘన స్వాగతం పలుకుతూ, వేద పండితులు ఆశీర్వాదాలు నడుమ చైర్మన్గా బాధ్యతలను రెడ్డి అప్పల నాయుడు స్వీకరించారు.. తమ అభిమాన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు చైర్మన్గా బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో రెడ్డి అప్పలనాయుడు శ్రేయోభిలాషులు, అభిమానులు, హమాలీ కార్మికులు, కూటమి నాయకులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, మెగా అభిమానులు, వీర మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.. ఏపీఎస్ఆర్టీసీ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు, ఆర్టీసీ అభివృద్ధికీ నిరంతరం కృషి చేస్తా అన్నారు.. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా తూచ తప్పకుండా నిర్వహిస్తానని తెలిపారు.. ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల సహకారం తీసుకొని ఆర్టీసీ అభివృద్ధిలో పాలు పంచుకుంటానని రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు.. మా ప్రియతమ నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఒక పెను మార్పు తేవాలని ఉద్దేశంతో పెట్టిన పార్టీ జనసేన పార్టీ అని, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని, వారు నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, తూచ తప్పకుండా సమర్థవంతంగా ప్రభుత్వానికి, ప్రజలకు అన్ని విధాలుగా సమన్యాయం చేస్తానని, వారు నాకు ఏదైతే అవకాశాన్ని కల్పించారో, దానికి ఎక్కడ కూడా వ్యతిరేకంగా వెళ్లకుండా, ప్రభుత్వ ఆస్తుల్ని పరిరక్షిస్తూ, ఏపీఎస్ఆర్టీసీ ద్వారా ప్రజలకు అంద సౌకర్యాలను ఎక్కడ ఏ విధమైన విఘాతం కలగకుండా, మంచి



ఆలోచనతో ఇచ్చిన ఈ పదవిని సద్వినియోగం చేసుకుంటానని ఇటు జనసేన పార్టీకి అటు కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి మన్ననలు పొందే విధంగా పనిచేస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనికల్ల నారాయణ రావు మాట్లాడుతూ ముందుగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న రెడ్డి అప్పల నాయుడు గారికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.. వీరి హయాంలో ప్రజలకు ఆర్టీసీ సేవలు మరింత మెరుగవుతుందని,ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు.. వీరికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.. అభినందించిన వారిలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, రాష్ట్ర కార్యదర్శి దెందులూరు సమన్వయకర్త శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు,జనసేన పార్టీ జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు నారా శేషు, మాజీ ఇడా చైర్మన్ ఎమ్.ఆర్.డి. బలరాం,బొద్దాని శ్రీనివాస్, పలు కుల సంఘాల నాయకులు, పి.ఏ.ఓ. ఉద్యోగ సంఘాల నాయకులు, ఏపీజేఏసీ ఉద్యోగ సంఘాల నాయకులు, ఏపీపీఏఓ ఉద్యోగ సంఘాల నాయకులు, ఏపీఎస్ఆర్టీసీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు, రెడ్డి అప్పలనాయుడు శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు..





## బలభద్రపురం శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా గణపతిహెూమం మరియు లక్షకుంకుమార్చన

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:20తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో వేదపండితులు మంత్రోచ్ఛరణలతో బజాభజింత్రీలుతో మాలధారణ చేసిన స్వాములు చేతులు మీదగాఎంతోవైభవంగా జరిగింది.హెూమం అనంతరం అక్కడకి విచ్చేసిన భక్తులు కు స్వాములు కు అందరికి శ్రీ అయ్యప్పస్వామి ఆలయ కమిటీ వారు దాతలు సహకారం తో భిక్ష ఏర్పాటు చేశారు.అనంతరం శ్రీ సొంతోషిమాతకి ఆడవారు చే లక్షకుంకుమార్చన చేయించారు. అనంతరం స్వాములు చే శ్రీ అయ్యప్పస్వామి వారికి విశేషమైన పూజాకార్యక్రమలు నిర్వహించారు. తరువాత స్వామివారికి రకరకాల పండ్ల రసాలుతో స్వామివారికి అభిషేకం జరిపించారు.ఈ కార్యక్రమంలో మాలధారణ చేసిన స్వాములు వారి కుటుంబ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో జరిగిన "నూతన పారిశ్రామిక వేత్తల ఔత్సాహిక సదస్సు"

జనసముద్రంన్యూస్, నవంబర్ 20, విజయవాడ.20/11/2024 బుధవారం విజయవాడ మాకినేని భవన్ (బందర్ రోడ్డు)లో దళిత బహుజనఫ్రంట్ ఆధ్వర్యంలో "నూతన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ప్రోత్సాహక సదస్సు " జరిగింది. ముఖ్య అతిధిగా ఏపీ యంఎస్ఇ నూతన చైర్మన్ టి.శివశంకర్ , దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ , దళిత బహుజనఫ్రంట్ జాతీయ ప్రధానకార్యదర్శి మేళ్ళం భాగ్యారావు , కాపు జాతీయ నాయకులు గాళ్ళ సుబ్రహ్మణ్యం , సాకే శంకర్ (డిబియఫ్) , కడప రెడ్డన్న , పల్నాడు జిల్లా దళిత బహుజనఫ్రంట్ అధ్యక్షులు పి. రామాంజనేయులు, పల్నాడు జిల్లా దళిత బహుజన ఫ్రంట్ జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూదనరావు (డిబియఫ్ ) పాల్గొన్నారు.



## హైందవశంఖారావం బహిరంగసభకు ఆహ్వానం అందజేసిన సత్సంగ్ ప్రముఖ్ నల్లమిల్లి వెంకటరెడ్డి

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:20తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో తూర్పు తిరుమల గా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్నవేంకటేశ్వర స్వామివారి ఆలయం లో ఆలయ కమిటీ వారికిఛలో విజయ వాడ దేవాలయాలను రక్షించుకుందాం హైందవశంఖారావం బహిరంగసభకు ఆహ్వాన పత్రికను విశ్వహిందూ పరిషత్ రంపచోడవరంజిల్లాసత్సంగప్రముఖ్ నల్లమిల్లి వేంకట రామా రెడ్డి సతీసమేతంగా అందజేయడం జరిగింది..

## కార్తీక బుధవారం సందర్భంగా కొవ్వూరి వెంకటరెడ్డి శ్రీమతి వెంకయ్యమ్మ దంపతులుచే స్వాములు కి అన్నదానం



జనసముద్రం న్యూస్: బిక్కవోలు, నవంబర్: 20తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 26వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక బుధవారం సందర్భంగా కొవ్వూరి వెంకటరెడ్డి(మెస్త్రి వెంకటరెడ్డి) శ్రీమతి వెంకయ్యమ్మదంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు,కొవ్వూరి వెంకటరెడ్డి (మెస్త్రి వెంకటరెడ్డి)శ్రీమతి వెంకయ్యమ్మ దంపతులువారి కుమారుడు సతీష్ రెడ్డి(కోట సతీష్) శ్రీమతి శ్రీదేవి దంపతులు వారి కుమారుడు బాలవెంకట మణికంఠ మధుసుధన్ రెడ్డి వారి అల్లుడు పోతంశెట్టి సాయిరఘు రామారెడ్డి వారిశ్రీమతి యామిని వెంకట ప్రియాంక మరియు వారి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.....





## అక్రమ నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడి 5250 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

### అక్రమ నాటు సారా రమాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యవతి,

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 20,


పోలవరం సర్కిల్ పరిధిలోని నాటు సారా తయారుచేసిన రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలవరం ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యవతి అన్నారు జిల్లా ఉన్నత అధికారులు ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ బి శ్రీలత మరియు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కెవి నాగ ప్రభు కుమార్ ఆదేశాల మేరకు తమకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు పోలవరం సర్కిల్ పరిధిలోని బుట్టాయిగూడెం మండలం మొద్దప్పగూడెం గ్రామ పరిధిలోని నాటు సారా తయారీకి సిద్ధంగా నిలవమించిన 26 డ్రమ్ములు 5200 లీటర్ల బెల్లం ఊట ను గుర్తించి ధ్వంసం చేసినట్లు పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యవతి తెలిపారు సర్కిల్ పరిధిలోని నాటు సారా తయారీ మరియు అక్రమ మద్యం రవాణా బెల్టు షాపుల నిర్వహణ చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు ఎన్ఫోర్స్మెంట్ ఫణి కుమార్ తణుకు ఇన్స్పెక్టర్ మధుబాబు మరియు సిబ్బంది తాడేపల్లిగూడెం ఇన్స్పెక్టర్ మురళీమోహన్ మరియు సిబ్బంది ఇన్స్పెక్టర్ రామస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంతమంది పిల్లలు ఉన్న ఎన్నికలలో పోటీ చేయవచ్చు ఏపీ పంచాయతీ సవర్ణ బిల్లులకు ఆమోదం



జన సముద్రం న్యూస్ -నవంబర్-20-2024

ఏపీ అసెంబ్లీ పంచాయతీ రాజ్ మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ నిబంధనలు మారునున్నాయి తాజాగా చేసిన చట్ట సవర్ణ ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా నేతలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఉంటుంది జనాభా వృధీ రేటు పెంపుల్లో భాగంగా ఏపీ మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలకు నేడు శాసనసభలో అమోదము లభించింది పంచాయితీ రాజ్ సహా పలు చట్టాలకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది ఆమోదం తెలిపింది మండలిలో ఈ బిల్లులకు ఆమోదం వచ్చాక గవర్నర్ ఆమోదం పొందుతే ఈ బిల్లులు చట్ట రూపం దాల్చునున్నాయి



## నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్

జనసముద్రం న్యూస్ నవంబర్ 20 ( పామిడి )

గుత్తి మండలం తొండపాడు గ్రామ వాస్తవ్యులు రాఘవేంద్ర గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె వివాహ మహెూత్సవ కార్యక్రమనికి గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జితేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా గుంతకల్లు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెదేపా పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ టీ. కేశప్ప, ఆంజనేయులు గౌడ్, రఘు గౌడ్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరవడం జరిగింది.

# పందలపాక హైస్కూల్ లో ప్లస్ టు విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసిన ఎన్ఆర్ఐ ప్రవీణ్ రెడ్డి

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:20తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కళాశాల నందు విద్యార్థిని లకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి సభాధ్యక్షులుగా ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఐ పడాల ప్రవీణ్ రెడ్డి పాల్గొని ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠశాల ఫౌండర్ కీర్తిశేషులు పడాల కృష్ణారెడ్డి గారి కుమారుడు పడాల ప్రవీణ్ రెడ్డి 30 మంది విద్యార్థినులకు 20000 రూపాయల ఏకరూప దుస్తులను అందజేశారు అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ ఎంపీసీ సీఈసీ విద్యార్థులకు 25 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్స్ ను అందజేశారు ఈ సందర్భంగా ఎన్నారై పడాల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు పడాల కృష్ణారెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా అత్యున్నత ప్రమాణాలతో విజయవంతంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నడపబడుచున్న శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నేటికీ అదే రీతిలో విజయాలను సాధిస్తూ ఉండడం చాలా ఆనందంగా ఉందని నాన్నగారి కోరిక మేర కు పాఠశాలకు ఏ అవసరమొచ్చినా తమ కుటుంబం ముందుంటుందని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం తమ లక్ష్యమని దానికి అనుగుణంగా విద్యార్థులు చదువులో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రవీణ్ విద్యార్థులను కోరారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ



చైర్మన్ కోణాల సత్తిరాజు అభివృద్ధి కమిటీ కన్వీనర్ సత్తి అచ్యుత రామారెడ్డి అభివృద్ధి కమిటీ సభ్యులు పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీ రెడ్డి పిజిటి నాగబాబు ఆదినారాయణ విజయలక్ష్మి వరలక్ష్మి పిడి ద్వారంపూడి యువ రాజారెడ్డి యువ రాజారెడ్డి ప్లస్ టు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# 26న జరిగే మహా ప్రదర్శన, ధర్నా ను జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ

జనసముద్రంన్యూస్, రొంపిచర్ల, నవంబర్ 20, పల్నాడు జిల్లా.26వ తేదీన జరిగే మహా ప్రదర్శన, ధర్నా ను జయప్రదం చేయాలంటూ ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీరొంపిచర్ల (20.11.2024) మండల కేంద్రమైన రొంపిచర్లలో బుధవారం ఎఐకెయస్, ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో రైతులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలంటూ సిపిఐ, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఐకెయస్ జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని అన్నారు. అన్ని రైతు సంఘాలు సంవత్సరము పాటు ఢిల్లీలో ఉద్యమాలు చేయడం వలన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసి, జాతికి క్షమాపణ చెప్పిందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. స్వామి నాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ నల్లచట్టాలు రద్దు కొరకు రైతు సంఘాలు చేపట్టిన ఉద్యమం ఈనెల 26న నాలుగు సంవత్సరములు పూర్తయి 5వ సంవత్సరములోకి అడుగు పెడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ప్రదర్శన, నిరసన కార్యక్రమం జరుగుతుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ భూమి పూజ కార్యక్రమం

## -హాజరైన ప్రభుత్వ అధికారులు, మరియు టిడిపి నాయకులు

జన సముద్రం న్యూస్ నవంబర్ 20 ( పామిడి )

బుధవారం రోజున అనగా పామిడి గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ పనులు ప్రారంభిచారు. ఇందులో భాగంగా మండల ప్రజా పరిషత్ నందు రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు భూమి పూజ చేసి పని ప్రారంభించడం జరిగినది. పామిడి గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ పనులకు రావలనుకునేవారు జాబ్ కార్డు లేనిచో జాబ్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవలెను. ఒకవేళ పాత జాబ్ కార్డు ఉన్నచో ఆది యాక్టివేషన్ చేయించుకొని ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్తీరా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్,బొమ్మ మోహన్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలి : కొమెర



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 20.మాచర్ల పట్టణంలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు బుధవారం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని బూత్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా తక్కువగా ఉందన్నారు. దీనిపై టీడీపీ నాయకులు, బూత్ ఇంచార్జ్ లు చొరవ తీసుకుని ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేయించాలని కోరారు.



# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి మాజీ ఎమ్మెల్యే గడిగోట మోహన్ రెడ్డి

## ముఖ్యఅతిథిగా రాజంపేట ఎమ్మెల్యే అమన్నాదరెడ్డి

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 20పెద్దవీడు గ్రామం కొత్తపల్లిలో సీతారాముడు గుడి ప్రారంభం ఘనంగా సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని భక్తులందరికీ సూచించాడు ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి సోమవారం మండలంలోని సీతారామ లక్ష్మణ సమేత శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేక పూజలు నిర్వహింపజేసారు. గ్రామస్తులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లకు దుశ్యాలవాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ,ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ భాస్కర్ రెడ్డి,వైసిపి యువ నాయకుడు మదన్మోహన్ రెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి,సూరం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా హయాంలో ఒక్కసారీ ఫిల్టర్ బెడ్లు మార్చలేదు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆవేదన



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి . నవంబర్. 20. గుడివాడ నియోజకవర్గంలో రూ.3. 30 కోట్లతో..మార్పించినట్లు వెల్లడి గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో గ్రామాల్లోఒక్కసారి కూడా ఫిల్టర్ బెడ్లు మార్చలేకపోయిందని డిప్యూటీ సీఎం, పంచా యతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. గ్రామానికి రూ.4 లక్షలు ఖర్చు చేసినా ప్రజలకు రక్షిత నీరు అందించే అవకాశం ఉండేదని ఆయన అన్నారు. ఇటీవల గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన నియోజకవర్గంలో రంగు మారిన నీరు సరఫరా అవుతోందని పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగం అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి రూ.3.30 కోట్లతో పాడైపోయిన ఫిల్టర్ బెడ్లను మార్పించారు. పవన్ కల్యాణ్ మంగళవారం సమావేశమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కృష్ణతేజ, ఇతర అధికారులు గుడివాడ నియోజకవర్గంలో ఫిల్టర్ బెడ్లు మార్చకముందు, మార్చిన తరువాత పరిస్థితులను వివరించారు. దీన్నో మోడల్ గా తీసుకుని మిగతా ప్రాంతాల్లోనూ అమలు చేయాలని మంత్రి ఆదేశించారు.



# విగ్రహ ఆవిష్కరణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్

జన సముద్రం న్యూస్ నవంబర్ 20 ( పామిడి ) గుంతకల్లు పట్టణంలో శ్రీ భక్త కనకదాసు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ని తన క్యాంప్ కార్యాలయంలో కురువ కులస్తుల మర్యాద పూర్వకంగా కలిసి 24-11-2024తేదీన గుంతకల్లు పట్టణంలోని బీరప్ప గుడి సర్కిల్లో ఉదయం 10 గంటలకు జరగబోయే ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది,ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం కురువ కులస్తులు మరియు తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందించిన పామిడి బిజెపి జిల్లా నాయకులు, అధ్యక్షురాలు

జన సముద్రం న్యూస్ నవంబర్ 20 ( పామిడి )స్థానిక పామిడి పట్టణంలోని సంత మార్కెట్ వీధికి చెందిన దినసరి కూలి పని చేసుకునే వేణు మరియు నరసమ్మ దంపతుల జ్యేష్ఠ పుత్రిక అయిన ప్రవల్లిక వివాహమునకు తన వంతు సహాయంగా 5000/- ఆర్థిక సాయం అందించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా పూజారి లక్ష్మీదేవి మరియు బీజేపీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్ ఇవ్వడం జరిగింది.



# .గ్రీవెన్స్ కి వచ్చే వారు అందరు ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలి జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిశోర్

జనసముద్రం న్యూస్, నవంబర్ 20, ప్రతి సోమవారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్ నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆధార కార్డు తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలి అని అన్నారు, ప్రతి సోమవారం లేదా ఎప్పుడైనా జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదులు – పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదు దారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు తీసుకురావాలని ఒక ప్రకటనలో తెలిపిన జిల్లా ఎస్పీ కావున జిల్లా ప్రజలు ఈ విషయం గమనించి సహాకరించలని జిల్లా ఎస్పీ తెలియ చేసినారు, పిర్యాధిదారులు ఎక్కడ నుంచి అయ్యిన పి.జి.ఆర్.ఎస్ యాప్ లో వారి యొక్క పిర్యాదు యొక్క వివరాలు దాని స్టేటస్ వివరాలు పొందవచ్చును అని జిల్లా ఎస్పీ తెలియ చేసినారు.



# ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలి రాజంపేటటిడిపి ఇంచార్జ్ సుగవాసిబాలసుబ్రమణ్యం

సుండుపల్లి-జనసముద్రం దినపత్రిక నవంబర్ 21

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం ముదుం పాడు గ్రామం కందల వాండ్ల పల్లి ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని రాజంపేటనియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ శ్రీసుగవాసి బాలసుబ్ర మణ్య అన్నారు.సుండుపల్లిమండలం ముదుంపాడు గ్రామం కందల వాండ్ల పల్లి లోశ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్టసందర్భంగా కందల వాండ్ల పల్లి ప్రజల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిధిగా రాజంపేటనియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నాయకులు శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యంగారు ఆలయంలోని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి ప్రసాదాలు స్వీకరించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలని,అప్పుడే సమాజం సన్మార్గంలో పయనిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బిజెపి మండలగ్రామ నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

# కార్తీక మంగళవారం సందర్భంగా కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి శ్రీమతి శ్రీలక్ష్మి దంపతులుచే స్వాములు కి అన్నదానం



జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:19తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 25వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక మంగళవారం సందర్భంగా కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(లక్ష్మీ పౌల్ట్రీ సత్తిబాబు)శ్రీమతి శ్రీలక్ష్మీదంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు,కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (లక్ష్మీ పౌల్ట్రీ సత్తిబాబు)శ్రీమతి శ్రీలక్ష్మి దంపతులు వారి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి శ్రీమతి కనకసుధ దంపతులు వారి కుమార్తె రేష్మకశ్రీజ, వారి రెండవ కుమారుడు రాజశేఖర్ రెడ్డి శ్రీమతి సత్య బానురేఖ దంపతులు వారి కుమారుడు సత్యవార్విక్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.



# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.20.

జిల్లా గ్రంథాలయ సంస్థ కృష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14.11.2024 నుండి 20.11.2024 వరకు షా గులాబ్ చందు జీవావత్ గ్రంథాలయం గుడివాడ నందు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అందరికీ వివిధ కేటగిరీలలో దేశభక్తి గీతాలు, వివిధ క్రీడల యందు పోటీలు నిర్వహించగా ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెనిగండ్ల రాము రావి వెంకటేశ్వరరావు కె. తులసి బాబు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ వారు, సీనియర్ పాత్రికేయులు డి. ఆర్.బి. ప్రసాద్ , హైకోర్టు న్యాయవాది సునీత గ్రంథాలయ శాఖ అధికారులు పాల్గొని విజేతలకు బహుమతులు బహుకరణ మరియు ప్రశంసా పత్రాలతో సత్కరించడం జరిగింది. సదరు దేశభక్తి గేయాల పోటీలలో విశ్వభారతి పాఠశాలలో 1వ తరగతి, చదువుతున్న చిఎం పి. రేఖా అనన్య ప్రథమ విజేతగా ఎంపికైనారు. విజేతలకు విజయవాడ ఎయిర్ పోర్ట్ అథారిటీ అఫ్ ఇండియా మెంబెర్ కె. తులసి బాబు చేతులు మీదగా బహుమతి %d% ప్రశంసా పత్రాన్ని అందించారు.

# అన్నదాతల ఆనందమే కూటమి ప్రభుత్వం లక్ష్యం: యాగంటి

జనసముద్రం న్యూస్ దుర్గి, నవంబర్ 20.అన్నం పెట్టే అన్నదాతలు ఆనందం ఉండాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. మండల పరిధిలోని ధర్మవరం లో వేంచేసి ఉన్న శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి 34వ వార్షిక మహోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకొవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఇది రైతుల ప్రభుత్వం అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహాయ సహకారాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులపాలు కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి అండగా నిలబడిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల అకౌంట్ లోకి 20వేలు జమ అయ్యే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసిందన్నారు. పండ్ల తోటల వ్యవసాయ పనిముట్లకు 90/ శాతం సబ్సిడీ ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దుర్గి లో ఏర్పాటు చేసిన మిర్చి యార్డులో రైతులు పండించిన మిర్చి పంటను కొనుగోలు చేసేవిధంగా కృషి చేస్తామన్నారు. ధర్మవరం మధ్యలోనే ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల



పంటపొలాలకు సాగునీరు అందిస్తామని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూటమి ప్రభుత్వం గోకులం పథకం ద్వారా పాడి పరిశ్రమను ప్రోత్సహించి పాడి రైతులకు ఆర్థికంగా సహాయం అందించి పశువుల ఆరోగ్య సమస్యలు, సంరక్షణ ఆదిక పాల ఉత్పత్తి లక్ష్యంతో వుందన్నారు. ఈకార్యక్రమంలో పులి హరి, నక్షత్రము ప్రసాద్ , తోటకూర శ్రీనివాసరావు, శెట్టిపల్లి యలమంద,దుర్బాకుల ప్రసాద్, తిక్క కొండలు, కోటేశ్వరరావు , సుబ్బారావు, కటకం రామారావు, వంకమళ్ళ కోటేశ్వరరావు, నాదెండ్ల శ్రీనివాసరావు,ఆకుల రామలక్ష్మణ, వున్నం మహేష్,గుండాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి సహాయంతో లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అభివృద్ధి చేస్తాం

### మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రంలో నవంబర్ 20

మండలం లోని ప్రధాన ప్రజా సమస్యలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు అయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారు అని మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ తెలిపారు.ఇప్పటికే తాగునీటి సమస్యలతో బాధపడుతున్నటువంటి అనేక గ్రామాలలో ఉచిత తాగునీటి బోర్లు ఏర్పాటు చేశారన్నారు. అనేక గ్రామాల్లో సి.సి రోడ్లు ఏర్పరిచి ప్రతి పల్లెకు రోడ్డు కనెక్టివిటీ పెంచారు. మండల కేంద్రంలోని కస్తూరిబా, గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడలు సైతం నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వం హయంలో గుంతలు పడిన రోడ్డులను సైతం మరమ్మతులు చేపిస్తున్నారు అన్నారు. స్కూల్ కి వెళ్లే పిల్లల కోసం ప్రత్యేకంగా స్కూల్ బస్సు ఏర్పాటుచేసి వారికి సమయానికి బస్సులు నడుపుతున్నారన్నారు. వైద్యం,కరెంటు, త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నారు. అలాగే రాయచోటి కడప జాతీయ రహదారిలోని గువ్వలచెరువు ఘాట్ ని టేన్నెలగా నిర్మించేందుకు కృషి చేశారు. అలాగే మండలం సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు అధికారులు అధికారులతో మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నారు అని యనమల మదనమోహన్ తెలిపారు. ఇప్పటికే సభ్యత్వాలు



పరంగా 8 వేల సభ్యత్వాలు చేశామని రాయచోటి తాలూకాలో లక్కిరెడ్డిపల్లి మండలం మొదటి స్థానంలో ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ షఫినాయక్, హేమంత్, మల్లికార్జున,మసూద్, డీలర్ అన్వర్, ముక్తార్ అహ్మద్, హరికృష్ణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన కాలనీలో అందుబాటులో లేని అంగన్వాడీ సేవలు



చిట్వేలి నవంబర్ 20 జన సముద్రం అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ ప్రపంచీకరణకు అందుబాటులో ఉన్న ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ సేవలు నేటికీ కూడా కొన్ని గ్రామాలలో అందడం లేదని తీవ్ర విమర్శలు ఉన్నాయి ముఖ్యంగా ఐసిడిఎస్ సేవలు కొన్ని గిరిజన గ్రామాలు అందడం లేదు తిమ్మాయిపాలెం పంచాయతీ ఇందిరమ్మ ఎస్టీ కాలనీలో నీ పిల్లలు అంగన్వాడి స్కూలుకు వెళ్లడం లేదని ఆ పిల్లలకు అందవలసిన పౌష్టికాహారం అనుకున్న స్థాయిలో అందడం లేదని తక్షణమే ఐసిడిఎస్ ఉన్నతాధికారులు గిరిజన గ్రామాలలో సేవలు అందుబాటులోకి తేవాలని ఆ గిరిజన గ్రామ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు ఈ విషయమై సిడిపిఓ నిర్మల జ్యోతి దృష్టికి తేగ కచ్చితంగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య



పరిష్కారానికి కృషి చేస్తానని పిల్లలను అంగన్వాడీ స్కూలుకు వచ్చే విధంగా ఏర్పాటు చేయిస్తానని ఆమె తెలియజేశారు ఇంతకుముందు కూడా అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు ఇంతకుముందు ఉన్న అధికారులు ఈ సమస్యను ఆలస్యం చేస్తూ వచ్చారు గిరిజన విద్యార్థులు అంటే ఇంత అలుసా అలాగే మండలంలో అంగన్వాడీ సెంటర్లో పనితీరుపై కూడా సంతృప్తికరంగా లేదని అందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటానని తను పర్యవేక్షించేటప్పుడు ఎప్పుడు ఎక్కడైనా సరే నిబంధనలకు విరుద్ధంగా వారు ప్రవర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు కచ్చితంగా సమయపాలన పాటించాలని కూడా కోరారు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ టీచర్లు కచ్చితంగా పాఠశాల నిర్వహించాలని అలా ఎవరైనా నిర్వహించిన దృష్టికి వస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు చిట్వేలి లో అనేక షాపులలో బాల కార్మికులు పనిచేస్తూ ఉన్నారని విషయం పై కూడా పర్యవేక్షించడం జరుగుతుందని అలా ఎవరైనా సరే 18 సంవత్సరాల లోపల ఉన్న వయసు ఉన్న వారిని పనిలో ఉంచుకున్నట్లయితే వారి మీద కేసులు నమోదు చేస్తామని కూడా తెలిపారు

# ఆధార్ క్యాంపులు నిర్వహణపై విమర్శలు

### అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు ఆధార కష్టాలు తప్పని వైనం

చిట్వేలి నవంబర్ 20 జనసముద్రం అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలో 19వ తేదీ నుండి ఆధార్ క్యాంపుల నిర్వహిస్తామని షెడ్యూల్ ప్రకటన విడుదల చేయడం జరిగింది ముఖ్యంగా ఆధార్ సెంటర్లో నిర్వహణ సక్రమంగా లేక సాంకేతిక సమస్యలు సాకుతో ప్రభుత్వ ఆధార్ సెంటర్లు చిట్వేలు మండలంలో పనిచేయుట ప్రశ్నార్థకంగా మారుతున్నది కచ్చితంగా ఆధార్ అప్డేట్ దగ్గర నుండి ఆఫర్ వరకు ఆధార్ కార్డుతో ముడిపడిన విషయం అధికారులకు తెలియనిది కాదు చిట్వేలు మండలంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మూడు శాశ్వత ఆధార్ సెంటర్ లను మంజూరు చేసినది చిట్వేలి ఆధార్ సెంటర్ పని తీరుపై అనేక రకాల విమర్శలు వస్తున్నాయి గత కొన్ని రోజుల నుండి ఆధార్ సెంటర్ మూతబడిన విషయం తెలిసినదే ఇటీవల ఆధార్ సెంటర్ పునరుద్ధరించినట్లు తిరిగి ఆధార కార్యక్రమాల చిట్వేలు సచివాలయ పరిధిలో జరుగుతున్నాయని ప్రజలు సంతోషించే లోపే తిరిగి ఆధార్ సెంటర్ పనిచేయకపోవడంతో అక్కడికి వచ్చిన ప్రజలు నిరాశగా వెను తీరుగావలసి వస్తున్నది మండలంలో ప్రవేట్ ఆధార్ సెంటర్లు నిరంత రాయంగా పనిచేస్తూ ఉంటే ప్రభుత్వ ఆధార సెంటర్లో మాత్రం సాంకేతిక కారణాలతో ఆధార్ కు సంబంధించినటువంటి కార్యక్రమాలు నిలిచివేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు తీవ్ర ఆందోళన ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మరియు ఎంపీడీవో క్యాంపుల నిర్వహణ పట్ల అశ్రద్ధ చూపుతున్నారని కచ్చితంగా ప్రజలకు ఆధార్ సేవలు అందుబాటులోకి తెచ్చే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు కేవలం పోలోపల్లి సచివాలయ పరిధిలోని ఆధార్




సెంటర్ మాత్రమే పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తుంది మిగతా ఆధార్ సెంటర్ లపై కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రస్తుత తరుణంలో తిరిగి ఆధార్ సెంటర్ లను పునరుద్ధరించే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ కి ప్రజా సమస్యల పరిష్కార నివేదిక లో తప్పకుండా కంప్లైంట్ చేస్తామని ప్రజల హెచ్చరించారు సంబంధిత అధికారులు వివరణ అడగగా సాంకేతిక కారణాల రీత్యా నగిరిపాడు చిట్వేలి ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడంతో అవి సక్రమంగా పనిచేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తొందరలోనే తిరిగి క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను నమోదు చేస్తున్న గంగిరెడ్ల మేఘుల దేవి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 20,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని,ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుని పార్టీకి అండగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘులాదేవి అన్నారు స్థానిక దళిత వాడలలో పార్టీ నాయకులను కలుపుకొని తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు ఈ సందర్భంగా మేఘులాదేవి మాట్లాడుతూ 100 రూపాయలు కట్టి సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటే మరణించిన లేదా 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆమె అన్నారు కొయ్యలగూడెం మండలంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు శరవేగంగా జరుగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు రానున్న రోజుల్లో అంచనాలకు మించి సభ్యత్వాలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు కొత్త రమ తదితరులు పాల్గొన్నారు.





## తంబళ్లపల్లె గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

జనసముద్రం న్యూస్ నవంబర్ 20 ( పామిడి రూరల్ )పామిడి మండల పరధి లోని తంబళ్లపల్లె గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఓబి సి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మరియు మండల అధ్యక్షుడు అంజి నాయక్ ఆధ్వర్యంలో తంబళ్లపల్లె గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు చేపించడం జరిగిందినరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా అనుచిత లబ్ధి పొందుతున్నాం అని హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ముందుకు వస్తు బీజేపీ ప్రాథమిక సభ్యత్వం పొందడానికి తంబళ్లపల్లి గ్రామ వాసులు ఉత్సుకత చూపడం ఆనందంగా అనిపించింది ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బాలల హక్కుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గంధం మల్లయ్య



జనసముద్రంన్యూస్, నవంబర్ 20, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం.

చిన్నారులకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం మల్లయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఎదగడానికి వారికి హక్కులు ఎంతో ముఖ్యమైనవి. చదువు, స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలని ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా గంధం మల్లయ్య తెలిపారు.

## రేవంత్, రుషిల పుట్టినరోజు వేడుకలు ప్రత్యేక అన్నదానం



కోడూర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 20

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట వాస్తవ్యులు మల్లెల. మణెమ్మ, మల్లెల. సుబ్రహ్మణ్యం, దంపతుల కవలలు ముద్దుల కుమారులు రేవంత్, రుషి, పుట్టినరోజు సందర్భంగా 20-11-2024 రేవంత్, రుషి, ల పుట్టినరోజు సందర్భంగా వీరి సోదరి మల్లెల.హరిణి, అక్కలు హరిణి , కడప.హరిత, బావలు సుమన్, బావమరిది కడప నిర్విక్ చేతుల మీదుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్న సమర్పణ ఆలయమునందు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి 3 గంటల వరకు అద్భుత ప్రత్యేక అన్న సమర్పణం జరిగినది అని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్న సమర్పణ ఆలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు ప్రత్యేక ఆహ్వానం తెలిపారు. ఇలాగే గొప్ప మనసున్న దాతలు ఎవరైనా అన్నదానం కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా అన్నదానం జరిపించాలని అనుకున్న దాతలు ఒక వారం ముందుగా క్రిందిఫోన్‌నెంబర్లను సంప్రదించవలెను9703105755, 9014184279, 9030068619.



## జక్కల చెరువులో జిల్లా కలెక్టర్ పర్యటన హాజరైన టిడిపి నాయకులు

జన సముద్రం న్యూస్ నవంబర్ 20 ( గుత్తి రూరల్ )

ప్రధాన మంత్రి గృహ నిర్మాణ పథకం మరియు గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిన సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం లోని గుత్తి పట్టణం జాక్కల చెరువు గ్రామం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం జిల్లా కలెక్టరు, ఐఏఎస్.వినోద్ కుమార్,ప్రభుత్వ అధికారులు మరియు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుమ్మనూరు నారాయణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం బీజేపీ జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





## సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వక్తృత్వ పోటీ జూనియర్స్ సెకండ్ ప్రైజ్ అందుకుంటున్న షేక్.అల్ఫియా

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 20,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం,విద్యతోపాటు, వివిధ క్రీడా పోటీలలో కూడా విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత బలుసు నాగేశ్వరరావు పేర్కొన్నారు. 75వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొయ్యలగూడెం శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన, విద్యార్థిని విద్యార్థులకు బుధవారం మహోత్సవాలు ముగింపు సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ ల సహాయ సహకారాలతో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పలువురు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యు. రాముడు, మానవతా సంస్థ అధ్యక్షులు మాటూరి సుధీర్, ఏవి సీతారామరాజు, రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చలో గాంధీభవన్లో 100 సం "పూర్తిచేసుకున్న సేవాదళ్ నాయకులతో ర్యాలీ.

## ఘనంగా సేవాదళ్ వాలంటరీ ఉత్సవాల సమావేశం..

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో బుధవారంఈ రోజు100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీభవన్లో సేవాదళ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా సేవాదళ్ ప్రెసిడెంట్ లాల్జీ దేశాయ్ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి ఆదేశాల యాదాద్రి జిల్లా నుండి హైదరాబాద్ కు బయలుదేరిన గాంధీభవన్ యాదాద్రి జిల్లా సేవాదళ్ భువనగిరి నుంచి వందమంది సేవాదళ్ వాలంటరీ ఉత్సవాలకు గాంధీభవనందు జరుపుకొనుటకు బయలుదేరినాము ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్ స్వాగతం తెలియజేశారు ఈ కార్యక్రమనందు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ మరియు ప్రస్తుత చైర్మన్ వెంకటేశ్వర్లు పోతంశెట్టి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సేవాదళ్ జిల్లా నందు ప్రతిష్టంగా కాంగ్రెస్ పార్టీకి ఒక సైనికులు లాగా పనిచేయాలని మరింత సేవాదాల్ని బలపరచాలని మరియు రాష్ట్ర గాంధీభవనందు వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సేవాదళ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో చలో గాంధీభవన్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు



సామల రవీందర్ యాదాద్రి జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షులు సప్పిడి శిరీష ఉమారాణి డాకూరి ప్రకాష్ ఏషాల ఉమాకాంత్ ఆలేరు అసెంబ్లీ నుంచి రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బూరి శ్రీనివాస్ మండల్ ప్రెసిడెంట్ జల్తా రాజు యాదగిరిగుట్ట సేవాదళఅధ్యక్షులు అంకం రాజేష్ఉప్పునూతల రాజశేఖర్ ప్రెసిడెంట్ సురేష్ తుర్కపల్లి ప్రెసిడెంట్ రాజు గౌడ్ మోహన్ బాబు, గ్యాస్ చిన్నా పాల్గొన్నారు.

# బాలలు స్థిరమైన భవిష్యత్తుకు మూల స్తంభాలు- సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్,

## ప్రభుత్వ బాలుర సదనంలో ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 20

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం అనేది పిల్లల హక్కులను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా వారి శ్రేయస్సును పెంపొందించడానికి అంకితమైన వార్షిక కార్యక్రమం. పిల్లలను ప్రభావితం చేసే విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు భద్రత వంటి సమస్యల గురించి అవగాహన పెంచుకోవడానికి ఇది ఒక అవకాశం. పిల్లలు స్థిరమైన భవిష్యత్తుకు మూలస్తంభమని మరియు వారి సామర్థ్యాన్ని పెంపొందించే వాతావరణానికి అర్హులని ఇది రిమైండర్గా పనిచేస్తుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మరియు డాక్టర్ డేవిడ్ ఏలియా అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ లోగల ప్రభుత్వ బాలుర సధనంలో సూపర్ డెంట్ దుబాకుల కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా:అశోక్ ,డా:డేవిడ్ లు పాల్గొని మాట్లాడారు. పిల్లల హక్కుల ప్రకటన ఆమోదించడం మరియు పిల్లల హక్కులపై కన్వెన్షన్ సంతకం చేయడం వంటి రెండు మైలురాళ్ళు విశ్వవ్యాప్తంగా బాలల హక్కులను పరిరక్షించడంలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. నాణ్యమైన విద్య మరియు ఆరోగ్య సంరక్షణకు సమాన ప్రాధాన్యతను నిర్ధారించడం పిల్లలపై




వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాలం పరిష్కరించడం, ఆన్ లైన్ మోసాల నుండి పిల్లలను కాపాడుతూ, డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడం, వివక్షరహిత, సమాన గౌరవం కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. అనంతరం బాలల హక్కులను కాపాడుతామంటూ అతిథులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బాలురసాధనం సిబ్బంది సునీల్,రంజిత్, దిలీప్, గుమ్ లాల్, రాజ్కుమార్ ,ప్రదీప్ ,ప్రియాంక, సుందర్ ,పవన్ లతో పాటు చైల్డ్ లైన్ సూపర్వైజర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశీలంలో కుక్కలవేట్ట

# బోనులో బంధించి హింసిస్తున్న వేటగాళ్లు

జనసముద్రం న్యూస్ (నవంబర్ )20-2024 నంద్యాల జిల్లా (శ్రీశీలం ) శ్రీశైలం పుణ్యక్షేత్రంలో బంధించి తీసుకొని వెళ్లి చంపేస్తాం లేదంటే అడవి ప్రాంతంలో వదిలేస్తాం అంటున్న వేటగాళ్లు కుక్కల్ని శ్రీశైలంలో ఉండకూడదని తెలియజేసిన దేవస్థానం అధికారులు నిమిత్తం మేము వాటిని బంధిస్తున్నామని తెలియజేసిన వేటగాళ్లు





# రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్

# కార్పొరేషన్ మెంబర్ గా ఆర్. రమేష్ నాయక్

జనసముద్రం న్యూస్ నవంబర్ 20 ( పామిడి )

అనంతపురం జిల్లా,గుంతకల్ నియోజకవర్గంపామిడి మండలం లో బుధవారం రోజున పాల్యం తాండ టీడీపీ చెందిన అర్ రమేష్ నాయక్ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ మెంబర్ గా ఎంపిక అయినందున నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి మరియు సోదరుడు గుమ్మునూరు నారాయణ కి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిమల ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ్ కుమార్ మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు తెలుగుదేశం బీజేపీ జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు

# 12 వేల రూపాయలు జీవన మృతిని ఇవ్వాలి



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్, నవంబర్ 20:- మండలంలోని గోవిందపురం ఎల్ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు మాట్లాడుతూ... వ్యవసాయ కూలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతి గా ఏడాదికి 12,000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటికి 11 నెలలు అవుతున్న ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు లంకెల బిందెలు ఉంచాడేమో అని అనుకున్న కానీ ఖజానా నంత ఖాళీ చేసి పోయాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సరైన కాదని, రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రం అన్న కెసిఆర్ తన పాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది శూన్యమేనని, దేశవ్యాప్తంగా 14 కోట్ల వ్యవసాయ కూలీలకు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ పరిపాలనలో వ్యవసాయ కూలీలకు చేసింది ఏమీ లేదని, ఒకరిపై ఒకరు సమత్కారాలు తో కూలీలను మోసం చేశారని, నెలకు 4016 ఇస్తానని హామీ ప్రకారం అంటే సంవత్సరానికి 45 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. తక్షణమే వ్యవసాయ కార్మికులు 12 వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.




## రాష్ట్ర స్థాయి బి ఎల్ ఎఫ్ సమావేశాలను విజయవంతం చేద్దాం

జనసముద్రం న్యూస్,20నవంబర్,హిందూపూర్.

పుట్టపర్తి జిల్లా హిందూపురంలోనే ఎన్జీ హోమ్ లో పుట్టపర్తి జిల్లా లాయర్ బహుజన లాయర్లతో సమావేశమై నవంబర్ 24 వ తేదీన విజయవాడలో జరగబోవు మొట్టమొదటి వార్షికోత్సవానికి ఈ జిల్లా నుంచి 50 మంది లాయర్లు తరిలా రావాలని ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ బహుజన్ లాయర్స్ ఫోరం విధివిధానాలు గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణప్ప గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉన్నారు అదేవిధంగా మన బహుజన లాయర్లు అయినా రవి గారు కుమార్ గారు కృష్ణమూర్తి గారు గోపాల్ గారు మూర్తి గారు మిగతా బహుజన లాయర్స్ మరియు బహుజనవాదులు చాలా మంది పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.




## భాగ్యనగర్ గ్రంథాల

## వారోత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానం

## పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం ఈరోజు జిల్లా కేంద్ర గ్రంధాలయం భువనగిరిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ కే గంగాధర్ హాజరైనారు . ముందుగా అదనపు కలెక్టర్ సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసినారు. అడిషనల్ కలెక్టర్ శాలువా మెమెంటోతో సన్మానించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .విజ్ఞానం నేర్చుకొని వ్యవస్థను మంచి మార్గంలో పెట్టడానికి పుస్తక పటనానికి ఎక్కువ సమయం కేటాయించాలని అందుకు గ్రంథాలయాలని ఉపయోగించు కోవాలని తెలిపినారు . స్వాతంత్ర ఉద్యమంలో గ్రంధాలయాల పాత్ర చాలా గొప్పదని తెలిపినారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి టీ మధుసూదన్ రెడ్డి గ్రంథాలయ అధికారి అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలేశ్వర్ , జంపాల అంజయ్య , అక్కెనపల్లి నరసింహారావు , ఆవుల వినోద్ , సుతారపు వెంకట నారాయణ , అక్కినపల్లి రఘురామారావు, మరియు లైబ్రేరియన్ సిహెచ్ రుకోధర్ , టి యాదగిరి స్వామి, జి రాజ్యలక్ష్మి, ఉద్యోగులు అనిత, కావ్య ,శీను, లక్ష్మమ్మ మరియు పాతకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది.





# నూతన గృహప్రవేశ

# కార్యక్రమానికి హాజరైన బీబీనగర్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్ కుమారుడు పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హజరై శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు పంజాల రామాంజనేయులు గౌడ్,సర్దార్ పాపన్న సేన అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,సామల వేణు,పంజాల సత్తయ్య గౌడ్,నారగోని మహేష్ గౌడ్,పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోయిన్,పింగల్ అన్న సేవాదళ్ ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహారెడ్డి,కుయ్య రమేష్,పంజాల ప్రసాద్,పంజాల యాదగిరి,కాసుల వెంకటేష్,కాసుల మహేష్ గౌడ్,రెడ్డబోయిన మహేష్,కాసుల అజయ్ కుమార్,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.20,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామ మాజీ సర్పంచ్ బిజిలి వసంత - రాములు ల కుమారుడు సాయి కిరణ్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్ మరియు రాఘవాపురం ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కేపిహెచ్బి డివిజన్ 7వ ఫేస్ లోని దోబీ ఘాట్ మరియు బ్రాహ్మణ సంక్షేమ భవనం నిర్మాణ పనులు పరిశీలించారు

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం నవంబర్ 20

ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్లామని ..నాడు ప్రారంభించిన పనులు నిర్మాణాలు పూర్తయ్య దిశలో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు ..అలాగే వెంటనే పనులు పూర్తి చేసి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు ..ఈ కార్యక్రమంలో.. డి సి వంశీకృష్ణ.. ఈ ఈ శ్రీనివాస్.. డి ఈ శ్రీదేవి,.. ఏ ఈ సాయి ప్రసాద్, జి హెచ్ ఎం సి డాక్టర్ కార్తీక్, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ప్రభావతి, ఎస్ ఆర్ పి శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఏ బాబురావు, నాయకులు సాయిబాబా చౌదరి, రాజేష్, వెంకటరెడ్డి, మహిళా నాయకులు, బ్రాహ్మణ సంఘం అసోసియేషన్ సభ్యులు, దోబీ గాట్ సభ్యులు పాల్గొన్నారు...



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కూకట్ పల్లి, ప్రతినిధి జన సముద్రం నవంబర్ 20

కూకట్ పల్లి నియోజక వర్గం లోని, బాలనగర్ కి చెందిన మేడ చందర్ లబ్ధిదారుడికి 60,000 /వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయం లో , బుధవారం రోజున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కిట్టు, శివ చౌదరి, అరుణ్ ,అస్లాం, సుంకన్న, ఆది రెడ్డి, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 21,నవంబర్,2024

# రాజేందర్ అన్న బాగున్నావా

**- ఆత్మీయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**
**- వేములవాడలో హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్రావు తో ఆత్మీయంగా ముఖ్యమంత్రి సంభాషణ..**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 20) వెలిచాల రాజేందర్ అన్న ఎలా ఉన్నావు.. బాగున్నావా.. అన్న అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడలో హెలిప్యాడ్ వద్ద వెలిచాల రాజేందర్ రావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ అన్న ఎలా ఉన్నావు.. బాగున్నావా.. అని ప్రత్యేకంగా పలకరించారు. రేవంతన్న బాగున్నా అని రాజేందర్ రావు సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకొని ఆత్మీయంగా పలకరించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎంతో పోరాట పటిమ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోని గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్న నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# దేశాన్ని పాలించే నాయకులను అందించిన గడ్డ కరీంనగర్ జిల్లా: సీఎం రేవంత్ రెడ్డి



(జనసముద్రం న్యూస్ నవంబర్ 20) కరీంనగర్ ప్రతినిధి రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన వేములవాడలో బుధవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి తొలిసారి పర్యటించారు. దాదాపు 500 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత హెలికాప్టర్?లో వేములవాడకు చేరుకున్న సీఎం రేవంత్?, వేములవాడ లో రాజన్నను దర్శించు కున్నారు. అనంతరం ఆలయాభివృద్ధి పనులు, రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు.

రూ. 235 కోట్లతో 4 వేల 696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల పనులకు భూమిపూజ చేశారు. రూ. 35 కోట్లతో చేపట్టే అన్నదాన సత్రం, రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ భవనం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా గల్ఫ్ దేశాల్లో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి బహిరంగా సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఆనాడు తలపెట్టిన పాదయాత్ర సందర్భంగా వేములవాడ ప్రజలకు మాటిచ్చాను.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడతానని, అందుకే ఈరోజు మాట నిలబెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం...ఆనాడు కెసిఆర్ అమరవీరుల కుటుంబాలను, మహిళను, నిరుద్యోగులనే కాకుండా వేములవాడ రాజన్నను కూడా మోసం చేశాడు అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ వేములవాడలో ఏమి అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ జిల్లా అనే నెంబర్ వన్ కరీంనగర్ జిల్లా ప్రజలు దేశాన్ని పరిపాలించే నాయకులను తయారు చేసింది, అన్నారు. మీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు ఏరోజు నా దగ్గరికి స్వార్థం కోసం రాలేదు రాజన్న జిల్లా అభివృద్ధి కోసం నిధులు అడిగాడు జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరాడు. అంతేగాని ఏ మంత్రి పదవి అడగలేదని ఆది శ్రీనివాసును కొనియాడారు..గల్ఫ్ లో మరణించిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లిస్తుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,తెలియజేశారు..

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్

## రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మహాబూబబాద్ జిల్లా నెల్లికుదురు మండలం పరిధిలోని మదనతుర్తి గ్రామంలో అన్నదాతల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు.

అన్నదాతలు పండించిన పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు, మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు, మాజీబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలపార్టీఅధ్యక్షులు,డైరెక్టర్లు,జిల్లానాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు, రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థ మహబూబాబాద్ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయము మహబూబాబాద్ నందు 14 నవంబర్ నుండి 20 నవంబర్ 2024 వరకు నిర్వహించబడిన వారోత్సవాలలో గీతాంజలి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వాళ్ల ప్రతిభ ఘనపరిచారు ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలలో విద్యార్థులు ప్రశంసా పత్రములు పొందారు జి. ప్రనూష జి. అస్మిత సిహెచ్ .అలేఖ్య డి. సత్య ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు పొందారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అదనపు కలెక్టర్ పర్సన్ ఇంఛార్జి జిల్లా గ్రంథాలయ సంస్థ మహబూబాబాద్ శ్రీ లెనిన్ వత్సల్ టాప్పో మరియు శ్రీమతి శ్రీలత కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ మహబూబాబాద్ పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలుగా నిలిచారు అని పిల్లలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ టీం మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు అనంతరం గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ డైరెక్టర్ కోనకంచి రామకృష్ణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందుంటూ ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్యాల పరిధిలోని అమన్ గల్ ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ ( సబ్ సెంటర్) ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు మరియు స్టాఫ్ సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే లాగా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలను ట్యాగ్ ఫెసిలిటీస్ కిపంపించాలని,102వాహనాన్ని వినియోగించుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలలోపు అందరికీ 100% అయ్యేలాగా చూడాలని, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో చేయాలని, రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి ఆరు నెలల వరకు మందులు వాడినచో నయమవుతుందని అన్నారు. రికార్డులను పరిశీలించడం మరియు అన్ని ఆన్లైన్ లో అయ్యేటట్టుగా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం

## తీన్మార్ మల్లన్న టీం కమిటీల నియామకాలకు ఆహ్వానం



(జనసముద్రం న్యూస్, నవంబర్ 20)
కరీంనగర్ ప్రతినిధిహుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు మాదం రజిని కుమార్ మరియు ఉపాధ్యక్షులు భావన గారి ఆదేశాలనుసారం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నియమించడం జరిగింది.మల్లన్న టీంలో ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి టీం సభ్యులు మండల అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది.జమ్మికుంట నేదురు కుమార్ స్వామి,వీణవంక దాట్ల శ్రీనివాస్ ,కమలాపూర్ కోవరాజ్ సాగర్,ఇల్లంతకుంట దేవరాజ్ నీ నియమించడం జరిగింది. హుజురాబాద్ మండలానికి అధ్యక్షులుగా స్టేట్ టీం లో మెంబర్ చేసినటువంటి బండ రమేష్ గారి మృతి పట్ల వారికి తీన్మార్ మల్లన్న టీం తరపున సంతాపం తెలియజేయడమైనది. హుజురాబాద్ మండలానికి అధ్యక్షునిగా కొంతమంది పేర్లను పరిశీలించడం జరుగుతుంది.స్టేట్ టీం ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలానికి కూడా అధ్యక్షుడిని నియమించడం జరుగుతుంది.రానున్న రోజుల్లో ప్రతి మండల గ్రామంలో కమిటీలు వేయడం జరుగుతుంది.

ఇకపోతే పేదలకు అందుబాటులో ఉండేలాగా రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో క్యూ న్యూస్ కార్యాలయాన్ని కూడా ఓపెన్ చేయడం జరుగుతుంది.తీన్మార్ మల్లన్న టీం అంటే పార్టీలకు అతీతంగా ఏప్పుడు పేద ప్రజలకు అండగాను, ఎక్కడైనా కూడా అన్యాయం జరిగినా అవినీతి జరిగినా మాట్లాడుతూ,

అక్రమాలను, అన్యాయాలను వెలికితీస్తూ. తీన్మార్ మల్లన్న టీం పేదల పక్షాన ఎప్పుడు ముందు ఉంటుంది. ఇప్పుడు ఉన్నటువంటి మండల అధ్యక్షులు గాని,కొత్తగా టీంలో చేరుతున్నటువంటి. సభ్యులు గాని. పేద ప్రజల తరపున నిలబడి. పేద ప్రజలు తరపున కొట్లాడుతూ. తీన్మార్ మల్లన్న టీం యొక్క ఆదేశాలను పాటిస్తూ. పనిచేయాలని హుజురాబాద్ నియోజకవర్గం తరపున తెలియజేస్తూ ఏదైతే రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో ప్రతి గడపలో తీన్మార్ టీం సభ్యుడు ఉండేలాగా కార్యాచరణ తీసుకోబడుతుంది.రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీల కోసం మల్లన్న కొట్లాడుతుంద్రు. అదే లక్ష్యంతో హుజురాబాద్ నియోజవర్గం టీం సభ్యులు కూడా వారికి అండగా నిలబడతారని తెలియజేసుకుంటూ.మేమెంతో మాకు అంతా అనే నినాదంతో ముందుకు వెళ్దామని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా రిజర్వేషన్లు గాని, వ్యాపారంలో గాని,పదవుల్లో గాని వారి జనాభా ప్రకారంగా అవకాశం ఇవ్వాలని. మా టీం తరపున ముందుకు వెళ్లడం కూడా జరుగుతుంది.

రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీలకు తీన్మార్ మల్లన్న టీం లో పెద్దపీట వేయడం కూడా జరుగుతుందని ఒక ప్రకటన లో తెలియజేయడం జరిగింది.

# ఐలాండ్ 3, లక్నవరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మహబూబాబాద్ పార్లమెంట్ ములుగు నియోజకవర్గం ములుగు నియోజకవర్గంలోని గోవిందరావుపేట మండల బుస్సాపూర్ గ్రామంలో "ది కోవ్ బై ఫ్రీకౌట్స్" తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో కలిసి ఐలాండ్ 3, లక్నవరం సరస్సును ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,దనసరి అనసూయ సీతక్క మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి గారు,జిల్లా కలెక్టర్ దివాకర్ ఐఏఎస్ ,జిల్లా ఎస్పీ శబరిష్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి నాయక్ ,సీనియర్ నాయకులు రాంరెడ్డి సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# కౌడిపల్లి గిరిజన గురుకుల కళాశాలలో

## - ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు







మెదక్ జిల్లా ప్రతినిధి, కౌడిపల్లి
నవంబర్ 20 (జనసముద్రం న్యూస్):
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలని పురస్కరించుకుని మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోగలగిరిజనగురుకుల కళాశాల (టిజిటిడబ్ల్యుయుఆర్జెసి)లో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల(పాఠశాల)లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలతో పాటు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ఫణి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కళాశాలలో గ్రంథాలయం ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించామని, పుస్తక ప్రదర్శ ఏర్పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, కాగా ఈ గ్రంథాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కలిగే విధంగా డిక్షనరీలు, కథలు, జీవిత చరిత్రలు,విజ్ఞాన,సామాజిక, చరిత్ర, మనోవికాసం,ఆటలు, వ్యాకరణ సంబంధిత, పోటీ పరీక్షలప్రత్యేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొవాలని తెలిపారు.

ఈ సందర్భంగా గ్రంథపాలకుడు డి. కొండల్ రెడ్డి,అధ్యాపకులువిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లోని పలు బ్యాంకులను పరిశీలించిన పోలీసులు





( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 20) బుధవారం రోజున హుజురాబాద్ టౌన్ మరియు మండల పరిధిలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ బ్యాంకుల నందు ఏసిపి శ్రీ శ్రీనివాస్ జి మరియు హుజురాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీ జీ తిరుమల్ పరిశీలించారు.

బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ, సీసీ కెమెరాలు మరియు బ్యాంకు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను సందర్శించి అట్టి బ్యాంకు వారితో మాట్లాడి సెక్యూరిటీ సిస్టంలో మరియు సీసీ కెమెరాలు విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతరం ఉండేటట్లు చూసుకోవాలని ఏదైనా అనుమానాస్పదంగా గాని కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. బ్యాంకుల భద్రత గురించి తగు సూచనలు చేసినారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మధిర టౌన్ జిలుగుమాడులో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 20,
ఈరోజు రావూరి రంగయ్య గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీ సభ్యతాలు తీసుకొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, సీనియర్ నాయకులు మేడా వెంకటేశ్వరరావు, వినుకొండ కృష్ణమూర్తి, వేల్పుల కొండ,షేక్ జానీ, ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలపై అవగాహన



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 20
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై జన్నారం నుండి కాంగ్రెస్ మండలంలోని కిష్టాపూర్, చింతగూడ, దేవునిగూడెం గ్రామాల ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అవగాహన కల్పించారు. బుధవారం సాయంత్రం వారు ఆయా గ్రామాలలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ అభయారణ్యాన్ని సందర్శించిన నెదర్లాండ్ దేశస్తులు



జన్నారం రిపోర్టర్ జనసంద్రం న్యూస్ నవంబర్ 20
జన్నారం మండలంలోని పలు అటవీ క్షేత్రాలను నెదర్లాండ్ దేశస్తులు పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం వారు జన్నారం మండలంలోని మల్యాల, అల్లినగర్, తదితర అటవీ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడున్న అటవీ, వన్యప్రాణులను వారు పరిశీలించారు. వారికి కవ్వాల్ అభయారణ్య విశిష్టత గురించి స్థానిక అటవీ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరైన ఆత్రం సుగుణక్క



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన జన్నారం మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సీపతి బుచ్చన్న పద్మ కూతురు గీతారాణి-రేవంత్ వివాహ శుభకార్యానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని మార్చాలి



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మంచిర్యాలజిల్లాజన్నారం మండలం లోని బాదం పెల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని మార్చాలని గ్రామస్తులు కోరారు.
ఆ పాఠశాల ఎదురుగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్తంభం స్థానంలో కొత్త స్తంభం తీసుకువచ్చిన దాన్ని మార్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులుస్పందించికొత్తస్తంభాన్ని బిగించి ప్రమాదాలు నివారించాలన్నారు.

# భద్రాద్రి జిల్లాలో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా...? లేరా ...? : సామాజిక కార్యకర్త కర్నె రవి.

### - స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు కనిపించడం లేదా...?



జనసముద్రం న్యూస్,
మణుగూరు, నవంబర్ 20.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు నుండి ఏటూర్ నాగారం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు మాత్రం తామేమి ఎరుగునట్లు ప్రవర్తిస్తున్నారని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి ఆరోపణ చేశారు. పలుమార్లు జిల్లా ఆర్ అండ్ బి అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ కు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రజల ప్రాణాలంటే వారికి లెక్కలేకుండా పోయిందని విమర్శించారు. అధికారులు వారు తీసుకుంటున్న జీతాల మీద తప్ప, ప్రజల ప్రాణాలపై శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. వాహనదారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సత్వరమే మణుగూరు - ఏటురునాగారం ప్రధాన రహదారిని బాగు చేయాలని, లేని పక్షంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి ,ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని అన్నారు.

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందెందుకు ఆయిల్ ఫామ్ సాగు-: ఏఈఓ అక్రమ్




జన్నారం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మంచిర్యాలజిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ క్లస్టర్ పరిధిలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే రైతులకు మంచి అవకాశం వచ్చిందని క్లస్టర్ అక్రమ్ తెలిపారు.
బుధవారం ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితోఎక్కువలాభాలు పొందేందుకు ఆయిల్ ఫామ్ సాగు ఉపయోగపడుతుందన్నారు. ఆయిల్ ఫామ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ,ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.

# రుక్మాపూర్ సైనిక పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసిన ప్రిన్సిపల్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తేదీ: 20.11.2024 నాడు తెలంగాణ చొప్పదండి మండల కేంద్రంలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల లో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల డైరెక్టర్ కల్నల్ కె.సి.రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి, రమేష్ సూపరింటెండెంట్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలోని నైపుణ్యము క్రియాశీలత వెలికి వచ్చి జిజ్ఞాస మరియు ఆసక్తి అలవడుతుందని అన్నారు.గత వారం రోజులుగా నిర్వహించిన క్విజ్ ఉపన్యాస వ్యాసరచన పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపల్ బహుమతులను ప్రధానం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



జనసముద్రం న్యూస్,నవంబర్ 20, భీమారం: చెన్నూర్- మంచిర్యాల ప్రధాన రహదారిపై భీమారం ఇప్పల బోగడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం జైపూర్ మండలంలోని రసూల్ పల్లి గ్రామానికి చెందిన ఆకుదారి మల్లేష్ వయస్సు (28) వృత్తి స్కూల్ బస్ డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.మల్లేష్ బుధవారం విధులకు హాజరవుతున్న సందర్భంలో ఎపి 28ఈబి8595 అనే నెంబర్ గల కారు ఢీకొనడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలియజేశారు. మృతుడి తల్లి ఆకుదారి రాజు ఫిర్యాదు మేరకు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు దర్యాప్తు చేపట్టారు.

# మండల కేంద్రంలో సుస్థిర వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



జనసముద్రం న్యూస్, పినపాక , నవంబర్ 20.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఐటిసి ఎం ఎస్ కే, మైరాడ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో అగ్రి బిజినెస్ సెంటర్ (ఏ బి సి) రైతులకు సుస్థిర వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మైరాడ సోషల్ మొబలైజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సీడ్ డ్రిల్లర్, డ్రమ్ సీడర్ ద్వారా రైతులు కరివేద వేయడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. తక్కువ పెట్టుబడి, కొద్దిపాటి నీటితో వ్యవసాయం ఎలా చేయాలి అనే విషయంపై రైతులకు మెలుకువలు నేర్పించారు. రైతులు పంట మార్పిడి విధానం పాటించాలని తద్వారా నేలలో హ్యూమస్ పొర సమృద్ధి చెందుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపి అధిక ఆదాయం పొందాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ , రైతులు ఇర్ప రామనాదం , సోంబోయిన కృష్ణ, భీమరాజు, సాంబశివరావు, అరె శంకరయ్య , కళ్యణ మహేశ్వరావు, మైరాడ సొసైల్ మొబైలైజర్ నాగేశ్వరావు, సతీష్ పాల్గొన్నారు.

# సర్వేలో గల్ఫ్ వలస కార్మికుల పక్క సమాచారం ఇవ్వాలి

**- రేషన్ కార్డులు, ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగిస్తారని సందేహం**

**- వివరాలు తెలిస్తేనే సంక్షేమ పథకాలకు వీలవుతుందంటున్న, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లెడ భూమయ్య**



ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 20 జన సముద్రం న్యూస్
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో విదేశాలకు వలస వెళ్లిన వారి సమాచారం ఇవ్వరా.. వద్దా? అని వలసదారుల కుటుంబాలు సంశయం వ్యర్థం చేస్తున్నాయి. కొన్ని చోట్ల వలస వెళ్లిన వారి సమాచారాన్ని కుటుంబ సభ్యులు ఇస్తున్నప్పటికీ, అనేక చోట్ల వలస కార్మికుల వివరాలను గోప్యం గా ఉంచుతున్నారని ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. గతంలో ఒకే రోజు సమగ్ర సర్వే నిర్వహించగా ఈ సారి పటిష్టంగా వివరాలను సేకరించాలనే ఉద్దేశంతో 15 రోజుల పాటు సర్వే జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 74అంశాలపై ఎన్యుమరేటర్లు సమాచారం సేకరిస్తుండగా, వలస కార్మికులకు సంబధించి మూడు ప్రత్యేక కాలమ్ లను రూపొందించారు. విదేశాలతో పాటు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన వారి వివరాలను నమోదు చేయడం తో ఎక్కడ ఉపాధి పొందుతున్నారు. వలస వెళ్లడానికి కారణం ఏమిటనే ప్రశ్నలను పొందుపరిచారు. గతంలో వలస వెళ్లిన వారి పేర్లను రేషన్ కార్డులు, ఓటర్ల జాబితాల నుంచి తొలగించడంతో ఈసారి కూడా అదే విధానం కొనసాగితే తాము నష్టపోతామనే భావించి అనేక మంది వలసల సమాచారం దాచేస్తున్నారు. మన రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి సంఖ్య దాదాపు 15 లక్షలు ఉంటుందని సమాచారం. ఇప్పటి వరకు వలస కార్మికుల అంశంపై ఎలాంటి సమాచారం సేకరించకపోవడంతో ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన సంఖ్య ఏది లేదు. తాజాగా గల్ఫ్ తో పాటు పాశ్చాత్య దేశాలకు వలస వెళుతున్న వారి సంఖ్య పెరుగుతోంది.
కు సంక్షేమ పథకాలను అమలు చేసే విషయం లో ముందడుగు వేయ దానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కూడా ఒక్క విషయం వెరీ క్లియర్... ఈ సర్వేతో రేషన్ కార్డులు తొలగించడాలు, పథకాల నుంచి తొలగించడాలు ఉండవు." అని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ఎలాంటి అపోహాలు లేకుండా వలస కార్మికుల వివరా లను పక్క గా నమోదు చేయిస్తే ప్రభుత్వానికి ఒక లెక్క తెలిసి.. గల్ఫ్ అండ్ అదర్స్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు కు ప్రభుత్వానికి సుముఖం అవుతుందని వారు అన్నారు

# ప్రజాపాలన కళా యాత్రలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహనలో జెండా ఊపి ప్రారంభించిన

## ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 20,
(జన సముద్రం న్యూస్) ఉట్నూర్:
ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. బుధవారం ప్రజా పాలన కళాయాత్రను సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఉట్నూరులో నిర్వహించారు. అదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ కార్యాలయంలో రాష్ట్రస్థాయి కళాకారులు అంతర్పుల నాగరాజు బృందం ఆధ్వర్యంలోబీ కొనసాగించనున్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలపై కార్యక్రమాలపై కలయాత్ర బృందం నిర్వహించనున్నారు. డిపిఅర్పి తిరుమల ఎమ్మెల్యేకు ఆహ్వానించారు. అదేవిధంగా ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని కిష్టాపూర్ దేవుని గూడా గ్రామాలలో ప్రజాపాలన సంక్షేమ పథకాలపై కళ యాత్ర బృందం నిర్వహించారు. సంస్కృతిక కళాకారులు ప్రదర్శన చేస్తూ ప్రజాపాలన ప్రభుత్వంపై పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలలో కలయాత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలు అన్ని మండల పట్టణ గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, కళకరుల బృందం, ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా శారీరక దృఢత్వం ,మానసిక ఉల్లాసం : సిఐ వెంకటేశ్వర్లు.



జనసముద్రం న్యూస్, పినపాక,నవంబర్ 20.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని వలస ఆదివాసి గుంపులైన మద్దెలగూడెం మరియు తిర్లాపురం ఆదివాసి యువకులకు బయ్యారం పోలీస్ స్టేషన్ తరఫున సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు ,ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవచ్చని ,ఆటల ద్వారా స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. గ్రామాల్లోని యువత చెడు మార్గాల వైపు పయనించకుండా ,సంఘ వ్యతిరేక శక్తులకు సహాయం చేయకుండా ఉన్నత మార్గంలో నడవాలని, చిన్న వయసులోనే మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ మహమ్మారిన పడకుండా ఉండాలని లేని పక్షంలో తమ విలువైన జీవితాన్ని కోల్పోవడం జరుగుతుందని తెలిపారు . మత్తు పదార్థాలకు బానిస కాకుండా సామాజికంగా, ఆర్థికంగా తమ కుటుంబ ఎదుగుదలకు తోడ్పడాలని ఆదివాసి యువకులకు సూచించడం జరిగింది.

# ఆదర్శ ఆటోమోటివ్స్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో న్యూ డ్యాజలింగ్ డిజైర్ కారు ఆవిష్కరణ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 20
మహబూబాబాద్ పట్టణకేంద్రంలోని ఆదర్శ ఆటోమోటివ్స్ షో రూమ్ లో నూతనంగా మారుతీ నుండి వెలువడిన డ్యాజలింగ్ డిజైర్ కారుని ముఖ్యఅతిథిగా విచ్చేసి మహబూబాబాద్ సీఐ పెండ్యాల దేవేందర్ ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ మహబూబాబాద్ లో ఆదర్శ ఆటోమోటివ్స్ బ్రాంచ్ ద్వారా అనేకమంది కస్టమర్లకు మారుతి సేవలు అందించడం అభినందనీయమన్నారు. రానున్న రోజులలో కొత్తగా వచ్చిన డిజైర్ కార్ అత్యధిక కొనుగోలు కావాలని ఆకాంక్షిస్తున్నానని కస్టమర్లకు కూడా ఈ కారు అత్యధిక సేఫ్టీ కి సంబందించిన ప్రత్యేకతలు రూపొందించిందని తెలిపారు
ఈ కార్యక్రమంలో ఆదర్శ వరంగల్ సేల్స్ మేనేజర్ రేణుకుంట్ల అశోక్ మహబూబాబాద్ మేనేజర్ శ్రీనాథ్ మరియు స్థానిక బ్యాంకు మేనేజర్స్ వినియోగదారులు షోరూం సిబ్బంది పాల్గొనడం జరిగినది

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# సీఎం పర్యటనలో ప్రణవ్ బాబు సందడి





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 20) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల2024బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రులతో పాటు హాజరైన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వోడితల ప్రణవ్ సందడి చేశారు అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంబించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి ,డీజీపీ జితేందర్..ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ కూడా ఉన్నారు

# ధరణి దరఖాస్తులు పెండింగ్లో లేకుండా చూడాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.20,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి:-ధరణి దరఖాస్తులు పెండింగ్లో లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుసంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.భువనగిరి ఎమ్మార్వో కార్యాలయాన్ని,భువనగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను,యాదగిరిగుట్ట మండలం సైదాపురం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.

# పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలి



జనసముద్రం న్యూస్,నవంబర్ 20
చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే చిన్న శంకరంపేట్ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కొనసాగుతుంది.

బుధవారం తహశీల్దార్ మన్నన్ మీర్జాపల్లి తండాలో ని సర్వేను పరిశీలించి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని ఎన్యుమరేటర్లుకు సూచించారు.అనంతరం చిన్న శంకరంపేట్ పట్టనములోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్,నవంబర్.20
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామ మాజీ సర్పంచ్ బిజిలి వసంత - రాములు ల కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నాయకులు సుర్వి జంగయ్య గౌడ్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎండీ.మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



జనసముద్రం న్యూస్ నవంబర్ 21

అమరావరం ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ యూత్ యాసారపు బాబు ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో నిజముద్దీన్ నాయకుడు అన్నం శౌ రెడ్డి వెంకటరెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నం కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టబోయిన వెంకటేశ్వర్లు సింగిల్ విండో డైరెక్టర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 26న నిరసన

జనసముద్రం న్యూస్ నవంబర్ 21

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని 10 జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిషన్ మోర్చా వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య ప్రధాన కార్యదర్శి గుంతిక కరుణాకర్ రెడ్డి అన్నారు బుధవారం పట్టణంలో ఈ నేల 26న తలపెట్టి నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుంది అన్నారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఇతర నిత్యావసర ధరలను పెంచి పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపిందన్నారు 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ను సవరించాలని అత్యధిక ధనవంతుల ఆదాయంపై ట్యాక్స్ పెంచి దానిని విద్య వైద్యం వంటి వ్యవసాయ రంగాలకు కేటాయించాలన్నారు నాలుగు లేబర్ కొడ్స్ తో పాటు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని బొగ్గు బ్లాకుల వేలాన్ని వాయిదా వేయాలని నేరుగా చేయాలని బొగ్గు గనులు కేటాయించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని పెన్షన్ 10000 అందరికీ అందించాలని మరియు ఇతర డిమాండ్లు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి యారగాని గురువయ్య ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు, ముక్కంటి జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు సయ్యద్ ముస్తాఫా నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ చింతలపాలెం మండల అధ్యక్షులు కత్తుల రవీందర్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఎస్ డబ్ల్యూ సి గోడౌన్స్ యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న ఫ్రూట్ మార్చంట్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్ పెట్టి వండర్స్ యూనియన్ అధ్యక్షులు జాన్ సైదా పెయింటింగ్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు శీలం వీరయ్య ఆటో యూనియన్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా

## సిఓఇ ప్రతిభ కేంద్రంలో 'చెకుముకి సైన్స్ సంబరాలు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):

సిఓఇ అలుగునూర్ గురుకుల ప్రతిభ కేంద్రంలో 'చెకుముకి సైన్ సంబరాలు -2024' గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సిఓఇ ప్రతిభా కేంద్రం అలుగునూర్ యందు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరిగినది. సమాజంలో శాస్త్రీయ దృక్పథం, శాస్త్రప్రచారం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి అవిరాళ కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక, జెవివికి కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం శాస్త్ర ప్రచారంలో జాతీయ అత్యున్నత పురస్కారాన్ని అందించింది. జెవివిని మీదిగా భావించి గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, విద్యా సంస్థల సిబ్బంది అందించిన సహకారంతో జనవిజ్ఞాన వేదిక "చెకుముకి సైన్స్ సంబురాల" ను విజయవంతంగా నిర్వహిస్తున్నది. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కల్గించడానికి, సైన్స్లో ప్రావీణ్యతను పెంచటానికి, సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి,శాస్త్రీయఆలోచనలు,పరిశీలనాసక్తి నిరేకెత్తించడానికి,సైన్స్అధ్యయనాన్నిప్రోత్సహించడానికి,శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించడానికి,



శాస్త్రవేత్తలుగా ఎదగటానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబురాలకి తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష విభాగం కూడా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తున్నది. గత సంవత్సరం జరిగిన చెకుముకి సైన్స్ సంబురాలలో దాదాపు 5.6 లక్షల మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఈ సంబరాలులో భాగంగా చెకుముకి ప్రతిభా పరీక్షను విద్యార్థినీ విద్యార్థులకు లైబ్రేరియల్ సుస్మిత నిర్వహించడం జరిగింది.



ఈ పరీక్ష పాఠశాల స్థాయిలో విద్యార్థులను ప్రోత్సహించి నిర్వహించడం జరిగినది, ఈ పరీక్షలో విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సైన్సు సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్షకు తొమ్మిదవ క్లాస్ విద్యార్థి కే.భరద్వాజ్, పి శ్రీకాంత్ టెన్త్ క్లాస్ ప్రథమ స్థానంలో నిలిచారు. మండల స్థాయికి ఎన్నికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అభినందించి మండల స్థాయిలో జిల్లాకు ఎన్నిక కావాలని కోరారు.

# బస్వాపురం రిజర్వాయర్ పూర్తి నిర్మాణంకై 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్





యాదాద్రి భువనగిరి జిల్లా ,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ నవంబర్.20

భువనగిరి మండలం బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని,నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలో రైతు బజార్ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయుటకు 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని,నిర్వాసితులకు నష్ట పర్యాయం చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్ ప్రారంభం చేసి 15 సంవత్సరాలు అవుతున్న ఇంకా పూర్తి కాలేదని అన్నారు.బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి నిర్మాణం జరిగితే సాగునీరు, త్రాగునీరుకు జిల్లాకు అందుతుందని అన్నారు.

ఎన్నికల ప్రచారానికి రిజర్వాయర్ నిర్మాణం చేశామని ప్రచారాలు చేశారు.తప్ప నిర్మాణం పూర్తి చేయలేదని వారన్నారు.రిజర్వాయర్ పూర్తి నిర్మాణం కోసం 500 కోట్లు అవసరం ఉంటే 50 కోట్లు ప్రకటించి ఆర్భాటాలు చేస్తున్నారని వాటితో రిజర్వాయర్ పూర్తి నిర్మాణం ఎట్లా పూర్తి అవుతుందని వారు ప్రశ్నించారు. రిజర్వాయర్ లో ఇండ్లు,భూమి కోల్పోయిన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని నష్టపరిహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపుతుందని విమర్శించారు.రిజర్వాయర్ లో భూమి, ఇండ్లు,కోల్పోయిన వారికి నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదనిన్నారు.రిజర్వాయర్ పూర్తి చేయడంతో గోదావరి జలాలను అందించవచ్చని అన్నారు.ప్రభుత్వం మూసికి 1,50,000 కోట్లు కేటాయించి సుందరీకరణ చేస్తుందని ప్రకటించారు. బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి నిర్మాణం కోసం 500 కోట్లు వెంటనే ప్రభుత్వం కేటాయించి పూర్తి నిర్మాణంచేపట్టాలని,భూనిర్వాసితులకు నష్టపరిహారం అందరికీ చెల్లించేటట్లు ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు.ఈ సామూహిక నిరసన దీక్షకు బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు,మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ,దయ్యాల నరసింహ,సిరిపంగి స్వామి,బబ్బూరి పోశెట్టి,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు,సిపిఎం మండల,పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య,వనంరాజు,వల్లాస్ అంజయ్య,కొండమడుగు నాగమణి,కొండఅశోక్,మధ్యపురంబాల్నరసింహ,కొండాపురం యాదగిరి,పాండాల మైసయ్య,పొట్ట యాదమ్మ,మంద కిరణ్,మచ్చ భాస్కర్,నరాల చంద్రయ్య,దిడ్డికాడిమైసయ్య,ఎండి.సలీం,మధ్యబోయిన సుందరయ్య, ఎనబోయిన లింగం తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ పులుల రక్షిత ప్రాంతంలో ప్రత్యేక అధికారులను నియమించాలి

## పులుల భయంతో పనులకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్న వ్యవసాయ కూలీలు- రైతు కూలీలు పి డి ఎస్ యు ప్రభంజనం

ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 20 జనసముద్రం న్యూస్

ఖానాపూర్ నియోజకవర్గం లోని కవ్వాల్ పులుల సంరక్షణ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా ఒంటరిగా తిరుగుతున్న పులులు లకు భయపడుతూ ఇంట్లోనే ఉంటు పనులకు వెళ్లకుండా భయంతో వణికిపోతున్న దిన కూలిలు!

అడవిలో పులి ఎలాంటి దాడి చేయకుండా అలాగే పులి మీద ఏలాంటి దాడులు జరపకుండా ప్రత్యేక అధికారులను నియమించాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం అన్నారు

కవ్వాల్ అభయారణ్యం పరిధిలో గల అడవి గ్రామాలైనటువంటి దొంగ పెల్లి, ఆల్లి నగర్, మల్యాల, నుండి నార్నూర్ మండలంలోని లోకారి గాదెగూడా, వంటి గిరిజన గ్రామాలలో ఇప్పుడున్న పత్తి చేను, వరి పొలాలు, కంది జొన్న వంటి,



సోయా సజ్జా, మొక్కజొన్న వంటి పంటలు కోతకు వచ్చాయి ఈ సమయానికి కూలీల అవసరం ఉంది కాబట్టి పనులకు వెళ్లే మహిళా కూలీలు, రైతు కూలీలు అడవి గుండా వెళ్లాలి మంగళవారం రాత్రి అటవీశాఖ అధికారులు సి సి ఫుటేజ్ లో కనిపించిన పులిఉందిఅనిగిరిజన గ్రామాలకు తెలియజేయడంతో వారు ఆందోళనలో ఉన్నారు కావున పులుల పై



ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక అధికారులను నియమించి టైగర్ జోన్ పరిధిలోనీ పకృతిని వన్యప్రాణులను తిలకించడంకోసం విదేశీ పర్యటకులు వస్తున్నందున వారికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని వారు కోరారు కార్యక్రమంలో దొనోజు శ్రీనివాస్ ఎనగందుల వినయ్ ఐలవేణి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు విజయవంతం చేయండి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.20,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి:-గాంధీ గోపాల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024" ను వచ్చే నెల డిసెంబర్ ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు తెలంగాణ యాదాద్రి రెడ్ల సంక్షేమ సంగం ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్ట,జిల్లా యాదాద్రి భువనగిరి నందు నిర్వహించబడును.

ఈ కార్యక్రమంలో గాంధీజీ 100 సంవత్సరాల క్రితం ప్రవచించిన అంశాల్ని ఐక్యరాజ్యసమితి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా గుర్తించి ప్రపంచ ప్రగతి కోసం 2030 నాటికి సాధించాలని ప్రకటించింది.ఈ లక్ష్యాలను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన ప్రతిష్టావ్ గత దశాబ్దా కాలంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలలోకి తీసుకు వెళ్తుంది.అవగాహన సదస్సులు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆచరించేలా కృషి చేస్తున్నాము.ఈ సదస్సులో గాంధీ సూచించి ఆచరించిన విజ్ఞానాన్ని ముఖ్యంగా సుస్థిర విద్య,సుస్థిర ప్రకృతి వైద్యం,సేంద్రీయ వ్యవసాయం,గ్రామీణ




పరిశ్రమలు,సుస్థిర ఇంధన వనరులు,పర్యావరణం,సుస్థిర క్రీడలు,మహిళా సాధికారకత నీటి సంరక్షణ అంశాలపై సదస్సు నిర్వహించి వీటికి అనుగుణంగా విజ్ఞానాన్ని స్టాల్స్ ద్వారా ప్రదర్శిస్తూ గాంధీ ఫోటో గ్యాలరీ,చరక ప్రదర్శన,గ్రామ నిర్మాణ ఇంజనీర్ల ప్రదర్శన,పురాతన, ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన,ప్రకృతి వ్యవసాయదారుల పంటల ప్రదర్శన,ఎద్దు గానుగ ప్రదర్శన,మల్కం గేమ్,యోగా ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.ఈ కార్యక్రమంలో సుమారు పది రాష్ట్రాల నుండి సేంద్రియ వ్యవసాయం మరియు సమీకృత వ్యవసాయం చేస్తూ వ్యవసాయ రంగానికి కృషి చేస్తూ భూమిని సంరక్షిస్తూ రానున్న తరాలకు పవిత్రమైన పుడమిని అందించే ఉత్తమ రైతు దంపతులకు సుమారు 115 మందికి పుడమిపుత్ర అవార్డులు వ్యవసాయ అనుబంధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నవ్యవసాయ రంగ అధికారులకు,శాస్త్రవేత్తలకు, వైద్యులకు,జర్నలిస్టులకు,ఎఫ్ ఓ పి లకు కిసాన్ సేవారత్న అవార్డులను 35 మందికి సాంప్రదాయ పద్ధతిలో సత్కరించి,పూజించాలనే సంకల్పంతో గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆలోచనలతో వినూత్న రీతిలో రైతు దేవోభవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించబడును.ఈ కార్యక్రమానికి పడమటి పావని కన్వీనర్ గా వ్యవహరిస్తారు.

పత్రికవిలేకరులుసమావేశంలోపాల్గొన్నవారు చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గానాల ప్రభాకర్ రెడ్డి బుర్ర దశరధ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మెరుగు మధు,వ్యవసాయ రంగ కన్వీనర్ శ్రీమతి పడమటి పావని,వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్,యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రాంబాబు,ప్రతినిధులు పాలకూర వెంకటేశ్వర్లు,డాక్టర్మిరియాలదుర్గాప్రసాద్,వెంకన్న,బాల రాజు,చిరంజీవినాయక్,సతీష్,పవన్,రాజ్కుమార్తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

## ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 20

నారాయణఖేడ్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద నల్ల బ్యాచ్ లతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ మండిపడ్డారు.

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి విద్యార్థుల పోరాటం వారి తల్లిదండ్రుల సహాకారం ఉందన్న విషయం సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని,




ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయటంలో నిర్లక్ష్యం చేయటం సిగ్గుచేటని, పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారటం లేదని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నిఖిల్ మరియు రాకేష్ తిరుపతి కార్తీక్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి:-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జనసముద్రం న్యూస్,నవంబర్ 20
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు , టాయిలెట్ల నిర్మాణానికి మంజూరు చేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నిర్మాణ




పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు,ఏ. ఈ . లు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన నాయకులు



యాదాద్రిభువనగిరిజిల్లా,భువనగిరినియోజకవర్గప్రతినిధి:
జనసముద్రం న్యూస్,నవంబర్ 20
యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఎండి



అవేస్ చిస్తిని కలసి సన్మానించిన మున్సిపల్ కౌన్సిలర్లు బానోతు వెంకట్ నాయక్,జిట్టా వేణుగోపాల్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్యామ్.

# లగుచర్లలో మంటపెట్టి మానుకోటలో ధర్నా

**- ఎమ్మెల్యే మురళీనాయక్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని బీఆరెస్**
**- మానుకోటకు భూటకపు హామీలిచ్చిన కేటీఆర్**
**- మీరు చేసిన పాలనలో శంకుస్థాపన రాళ్లు అభివృద్ధి లేక సిగ్గుతో సచ్చిపోతున్నాయి.**
**- లగుచర్ల మంట రాష్ట్ర వ్యాప్తం చేసేందుకే భూటకపు ధర్నా.**
**- గిరిజనుల నేస్తం కాంగ్రెస్ హస్తం.**
**- శంతన్ రామరాజు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి**

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 20

మహబూబాబాద్.లగుచర్లలోమంటపెట్టిమానుకోట లోధర్నా చెయ్యడమేమిటని కేటీఆర్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రశ్నించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బీఆరెస్ తలపెట్టిన ధర్నా స్థలంలో పాత్రికేయులతో మాట్లాడారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన బీఆరెస్ రాష్ట్ర వ్యాప్తంగా అవాస్తవాలతో ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వంపై ఉసిగొల్పి బురదజల్లే కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. అందులో భాగంగా లగుచర్లలో ఫార్మా బాధితుల ముసుగులో బీఆరెస్



శ్రేణులు కలెక్టర్ పై దాడి చేసి అమాయక గిరిజన ప్రజలను జైళ్ళ పాలు చేశారని ఆగ్రహం వెళ్ళగక్కారన్నారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పెట్టిందిపేరైన బీఆరెస్ ఉద్యమాలగడ్డ మానుకోట గడ్డపై ధర్నా తలపెట్టడం సిగ్గుచేటన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక గిరిజనుల పేరుతో ధర్నా నిర్వహించడం సరైంది కాదని హితవు పలికారు. గిరిజనులకు ఎస్టీ హోదాఇచ్చి వారిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయే అని ఉద్ఘాటించారు. గతంలో మంత్రి హోదాలో కేటీఆర్ మానుకోట మున్సిపాలిటీకి కేటాయించిన 50కోట్ల నిధులు, 2018లో 21, 22, 23 వార్డులకు కేటాయించిన ఒక కోటి తొంబై ఎనిమిది లక్షల నిధులు ఏమయ్యాయని అడిగారు. కేంద్రప్రభుత్వంతో సంబంధం లేకుండా బయ్యారం ఉక్కుపరిశ్రమకు ముందడుగు వేసి ఇక్కడి గిరిజనుల అభ్యున్నతికి పాటుపడతామన్న హామీ యాడ పోయిందని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. అభివృద్ధి పనులకోసం బీఆరెస్ ఏర్పాటు చేసిన పైలాన్లు, శంకుస్థాపనరాళ్లు సిగ్గుతో సచ్చి పోతున్నాయన్నారు. ఎందరో విద్యార్థులు మేధావుల బలిదానాల పునాధులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను అవమాన పరిచిన ఘనత మీదే అన్నారు. అధికారంలో వున్నన్ని రోజులూ ఎస్సి, ఎస్టీ మైనారిటీ వర్గాల అభివృద్ధి గుర్తుకురాకపోగా ప్రశ్నించిన వారిని భయపెట్టిన గొప్ప చరిత్ర బీఆరెస్ దే అన్నారు. ఇప్పుడూ.. ఎప్పుడూ... ఈరాష్టంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందని.. టచ్ చేసే దమ్ము ఏపార్టీకి లేదని అన్నారు. మూడా ఏర్పాటుకు కృషిచేసిన మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్హయాంలోమహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలుస్తుందనందంలో ఏలాంటి సందేహం లేదన్నారు. ఇకనైనా బీఆరెస్ శ్రేణులు వాస్తవాలు గ్రహించి మసలుకోవాలని లేకుంటే ప్రతిపక్ష స్థానం కూడా గల్లంతయ్యే ప్రమాదం ఉంధన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, కోలా సత్యం, గుంజె హన్మంతు, మోతిలాల్ నాయక్, ఆల్వాల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

**-కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి.**
**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు.**

బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, నవంబర్ 20:

డబుల్ బెడ్రూం ఇళ్లకు ప్రభుత్వం తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రావినూతల డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీని బుధవారం పరిశీలించారు. ఇళ్లలో నివాసముంటున్న లబ్ధిదారులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... రావినూతల గ్రామంలో లబ్దిదారులకు ఇచ్చిన 20 డబుల్ బెడ్రూం ఇళ్లు స్లాబ్లు పగుళ్ళు, గోడలకు నెర్రలు వచ్చి ప్రమాదకరంగా మారాయని ఆరోపించారు. వర్షపు నీరు స్లాబ్ ల నుంచి లీకు అవుతూ ఫ్యాన్లు కాలిపోవడంతో పాటు, గోడలకు విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు. పునాదులు, గోడలు, స్లాబ్ లలో సరిపడ సిమెంట్ కలపకుండా రాయిదుబ్బను కలిపి, నాణ్యత లేకుండా నిర్మాణాలు చేశారని అన్నారు. డబుల్ బెడ్రూం



ఇళ్లు స్లాబ్ లకు పగుళ్లు వచ్చి కూలుతున్నాయని, స్లాబ్ లను తీసి నూతనంగా స్లాబ్ లను వేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ బెడ్రూం కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ నిత్యం ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లను పర్యవేక్షించిన అధికారులపై, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరమ్మత్తులు చేపట్టడంతో పాటు మౌళిక వసతులు కల్పించి డబుల్ బెడ్రూం ఇళ్ల వాసుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ యూత్ నాయకులు గుంపుల మనీష్, కాలనీ వాసులు పటాన్ముజ్మెన్నీ, తాళ్లూరి భవాని, బాణాల వెంకటరమణ, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..!!

## మొక్కజొన్నలు అమ్ముతున్న ఓ మహిళ వ్యాపారితో సరదాగా ముచ్చటించి సమస్యలు తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే..

ఖానాపూర్ నియోజకవర్గ
నవంబర్ 20 జనసముద్రం న్యూస్

కడెం : దస్తురాబాద్ మండలంలోని రేవోజీపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకుడి కుమార్తె వివాహానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కడెం మండలంలోనిఉడుంపూర్గ్రామంలో మొక్కజొన్నలు అమ్ముతున్న ఓ చిరు వ్యాపారి దుకాణం వద్ద కారు ఆపి, సరదాగా అలా మొక్కజొన్నలు తింటూ...ఆ వ్యాపారితో అరగంట సేపు ముచ్చటించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా...లేదా అని ప్రశ్నలు వెశారు.సమస్యలపై ఆరా తీశారు.ఆ వ్యాపారి సైతం కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమాలు బాగున్నాయని సమాధానం ఇచ్చారు.



కుటుంబ పోషణ మొత్తం మొక్క జొన్నల వ్యాపారం పైనే ఉందని ఆమె పేర్కొన్నారు.తన కొడుకుకు అంగవైకల్యంఉందని,నెలకు4వేల పెన్షన్ వస్తుందని ఆమె ఎమ్మెల్యే కు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి మొక్కజొన్నలు కొనుగోలు చేసి జీవనాన్ని



కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే హోదాలో ఉంటూ... ఏకల్మషం లేకుండా తనతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం పట్ల ఆ మహిళ వ్యాపారి సంతోషం వ్యక్తం చేశారు.

# 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని చంద్రమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన వి.రాము గృహప్రవేశానికి

కూకట్ పల్లి, ప్రతినిధి
జనసముద్రం న్యూస్ : నవంబర్ 20

ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, వెంకటేష్, పోశెట్టి గౌడ్, ఆనంద్, ఫలాయనమ్మ తదితరులు పాల్గొన్నారు



### మీ ఫైల్స్ కి గోప్యతా ?మాకు ఇచ్చే సమాచారంలో నిర్లక్ష్యమా ? ప్రతి పేజీ పై సెక్షన్ 2 (జె )2 ధ్రువీకరణ ఎక్కడ? మధ్య నిషేధ (ఆబ్కారి)ఇన్స్పెక్టర్ కార్యాలయం పెద్దపల్లి ప్రజా సమాచార అధికారి ఈ సరిత కు తెలుగు చదవడం రాదా?

జనసముద్రం న్యూస్ : నవంబర్ 20
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

మధ్య నిషేధ (ఆబ్కారి)ఇన్స్పెక్టర్ కార్యాలయం పెద్దపల్లి కి సంబంధించి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4(1) బి ప్రకారం

**స్వచ్ఛందంగా వెల్లడించే 17అంశాల**

సమాచారం పై ఆర్టిఐ దరఖాస్తును తేదీ : 14 అక్టోబర్ 2024 రోజున పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ. చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ దరఖాస్తు చేశారు. ఆ కోరిన సమాచారం పై ప్రజా సమాచార అధికారి ఈ సరిత మధ్య నిషేధ (ఆబ్కారి)ఇన్స్పెక్టర్ కార్యాలయం పెద్దపల్లి వారు తేదీ : 12 నవంబర్ 2024 , లేఖ నెం. ఆర్. సి. నెంబర్ : 03/2024/ పి అండ్ ఇఎక్స్ / పెద్దపల్లి అను 17 అంశాల సమాచారాన్ని లేఖ ద్వారా పంపించగా ఆ లేఖ బొబ్బిలి సత్యనారాయణ కు తేదీ: 18 నవంబర్ 2024 రోజున అందింది అట్టి లేఖ లో 14వ అంశానికి సంబంధించి ఇచ్చిన సమాచారంలో అంశం 6లో పేర్కొన్న విధముగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పెద్దపల్లి కార్యాలయం వద్ద డాక్యుమెంట్లు అనగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ మాదకద్రవ్యాలకు చట్టాలు లో రిజిస్టర్ అయిన కేసు ఫైల్స్ , వివిధ అప్లికేషన్స్ , విచారణ చేసిన ఫైల్స్ , ఆఫీసుకు అనుసరించిన రికార్డు బుక్స్ ఉన్నాయి అందులో విచారణ పూర్తికాని కొన్ని గోప్యమైన ఫైల్స్ ఉండడం వలన జతపరచరాదని లేఖలో తెలియజేశారు. కానీ ఇక్కడ 14 అంశం , 6 అంశంలో పేర్కొన్న విధంగా సంబంధించిన సమాచారాన్ని స్పష్టంగా పక్కాగా ఇవ్వరాదని తెలియజేశారు. కానీ

ప్రజా సమాచార అధికారి ఈ సరిత మధ్య నిషేధ (ఆబ్కారి) ఇన్స్పెక్టర్ కార్యాలయం పెద్దపల్లి వారు బొబ్బిలి సత్యనారాయణ కోరిన విధంగా ఆర్టిఐ దరఖాస్తు సమాచారాన్ని దరఖాస్తులోని ఆర్టిఐ సెక్షన్ 2 ( జె ) ( ii ) ప్రకారం ప్రతి పేజీని అధికారి స్టాంపు లేదా కార్యాలయం స్టాంపు వేసి సంతకం చేసి ధ్రువీకరించలేదని బొబ్బిలి సత్యనారాయణ తాను చేసిన ఆర్టిఐ దరఖాస్తులో స్పష్టంగా వ్రాశాడని అయినా కూడా సమాచారాన్ని ప్రతి పేజీని ప్రజా సమాచార అధికారి ధ్రువీకరించకుండా పంపించారు.

సమాచార హక్కు చట్టం పై ప్రజా సమాచార అధికారి ఈ సరితకు అవగాహన లేదా ? ఆర్టిఐ దరఖాస్తును పూర్తిగా చదువలేదా? అసలు తెలుగు చదవడం రాదా? అనేలా ప్రజా సమాచార అధికారి సమాచారాన్ని పంపించారు.

# నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వెళ్లడం జరిగింది



కూకట్ పల్లి, ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 20

నిజాంపేట్ లో కరూర్ వైశ్యా బ్యాంక్ ఎదురుగా వున్న గోకుల్'Sభువనం అపార్ట్మెంట్ లో మేడిధి వెంకటేశ్వరరావు శ్రీమతి వరలక్ష్మి వారి నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మన జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఆడబాల షణ్ముఖ, పోలెబోయిన శ్రీనివాస్, కళ్యాణ్,పులగం సుబ్బు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కూకట్ పల్లి, ప్రతినిధి,జనసముద్రం న్యూస్ : నవంబర్ 20

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ పరిధిలోని హైరైస్ పి .వి .ఆర్ లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని అభయ ఆంజనేయ స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram